www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 185 మంగళవారం, మార్చి 31, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## బీహార్ శాసనమండలికి నితీశ్ కుమార్ రాజీనామా

**- బిజెపి అధ్యక్షుడు నితిన్ నబీ కూడా రాజీనామా**



పాట్నా,మార్చి 30 : బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శాసనమండలికి సోమవారం రాజీనామా చేశారు. మార్చి 16వ తేదీన ఆయన రాజ్యసభకు ఎన్నికయ్యారు.

మిగతా2లో...

## మావోయిస్టు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్..

- లొంగిపోయిన మవోయిస్ట్ నారాయణరావు
- వారికి పరిహారం అందిస్తామన్న డిజిపి
- ఎపి నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని ప్రకటన
- మావోయిస్ట్ ఉద్యమం కనుమరుగైందన్న నారాయణ



2లో

## ప్రధాని మోడీ ఫొటో పెడతాం: సిఎం రేవంత్



హైదరాబాద్, 3: సన్న బియ్యం పథకానికి తమ కు ఏటా రూ. 14,500 కోట్ల రూ.ల వ్యయం అవుతున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

మిగతా2లో...

## కేరళలో ఎల్‌డిఎఫ్‌లో బిజెపి కుమ్మక్కు

**- ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఆరోపణలు**



**తిరువనంతపురం,మార్చి 30 :** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ కు బీజేపీ పరోక్షంగా మద్దతిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పోటీ యూడీఎఫ్‌కు, సీపీఎం-బీజేపీ కంబైన్‌కు మధ్యే జరగనుందని అన్నారు. పట్టంనాంతిట్ట జిల్లాలోని అదూర్‌లో

మిగతా2లో...

## ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ

- త్వరలోనే ప్రజలకు క్యాన్సర్ టెస్టుల నిర్వహణ
- 50 శాతం సీట్లు పెంపు వెనక పెద్ద కుట్ర
- దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం చేసే ఎత్తుగడ
- దీనికోసం బిజెపి లక్ష్మణ రాజీనామా చేయాలి
- కెసిఆర్ వల్లనే తనకు మంచి పేరు వస్తోంది
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 30 :** ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర

మిగతా2లో...



## మావోయిస్టు రహిత ప్రాంతంగా బస్తర్

**- అభివృద్ధి దిశగా ముందుకు..: కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా**

**న్యూఢిల్లీ,మార్చి 30 :** బస్తర్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మావోయిస్టు రహిత ప్రాంతంగా ప్రకటించారు. సోమవారం లోక్‌సభలో ఆయన మాట్లాడారు. మావోయిస్టుల ఏరివేతకు మార్చి 31 డెడ్‌లైన్ అని తెలిపారు. బస్తర్‌లో ప్రస్తుతం మావోయిస్టులు లేరని,

మిగతా2లో...

## ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం


- త్వరగా ఒప్పందం కుదుర్చుకుని దారికి రావాలి
- మరోమారు తీవ్ర హెచ్చరిక చేసిన ట్రంప్



2లో

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

- కోటి ఎకరాల భూ ఆక్రమణకు టెండర్
- ముఖ్యమంత్రి, మంత్రుల భూ దందాకు సామాన్యుల బలి
- వట్టినాగులపల్లిలో బాధితులకు కెటిఆర్ పరామర్శ
- అండగా ఉంటామని హామీ



**హైదరాబాద్,మార్చి 30 :** సీఎం రేవంత్ రెడ్డి పలుకుబడిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ సహా, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పర్యటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టనాగులపల్లిలో

మిగతా2లో...

## రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమాలపై మండలిలో ఆందోళన

- మంత్రి పొంగులేటి బర్తరఫ్‌కు బిఆర్‌ఎస్ సభ్యుల డిమాండ్
- ఒకరోజు బిఆర్‌ఎస్ సభ్యుల సస్పెన్షన్
- శాసనమండలిలో సభ్యుల సస్పెన్షన్ తొలిసారి



**హైదరాబాద్,మార్చి 30 :** శాసన మండలిలో బీఆర్‌ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. అక్రమ మైనింగ్ అంశంలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంపై సభా సంఘం వేయాని.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు. ఛైర్మన్ పోడియం వద్దకు వచ్చి ప్లకార్డులు పట్టుకుని ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. దీంతో మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ ఈ అంశంపై సీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు శాసనసభలో సీఎం రేవంత్ స్పష్టం చేశారని చెప్పారు. మరోవైపు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా సభా కార్యక్రమాల నిర్వహణకు సహకరించాలని పదే పదే కోరారు. పెద్దల సభ గౌరవాన్ని కాపాడాలని శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు ఆందోళన కొనసాగించడంతో వారిని సస్పెండ్ చేయాలని మంత్రి తీర్మానం ప్రవేశపెట్టారు. దీంతో ఈరోజు బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలను మండలి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు.



## జీవో 317ను వెంటనే రద్దు చేయాలి

- వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలి
- గతంలో పిసిసి చీఫ్‌గా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- సిఎం రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ

హైదరాబాద్,మార్చి 30

హైదరాబాద్: జిఒ 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. వన్ టైం రిలీఫ్ కింద ఉద్యోగులను స్వస్థలాలకు బదిలీ చేయాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఆమె సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత అప్పటికే వివిధ ఉమ్మడి జిల్లాలు, జోన్‌లలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రాతిపాదికన కొత్త జిల్లాలు, జోన్‌లలో పోస్టింగ్స్ ఇచ్చారని గుర్తు చేశారు.

## బంగారు గని వద్ద దుండగుల దాడి..70 మంది మృతి



**హైదరాబాద్ ,మార్చి 30 :** దక్షిణ సూడాన్‌లో మారణహోమం చోటుచేసుకుంది. రాజధాని జుబాకు సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న జెబెల్ ఇరాక్ బంగారు గని వద్ద గుర్తుతెలియని సాయుధ దుండగులు జరిపిన దాడిలో 70 మందికి పైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య 85 వరకు ఉండొచ్చని కొన్ని అనధికారిక వర్గాలు చెబుతున్నాయి.ప్రాథమిక నివేదికల ప్రకారం, బంగారు గని వద్ద తలెత్తిన ఒక వివాదమే ఈ దాడికి కారణమైంది. సాయుధ దుండగులు

మిగతా2లో...

# బంగారు గని వద్ద దుండగుల దాడి..70 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారిగా పౌరులపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో అనేక మంది తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఈ ప్రాంతంలోని గనిపై దాడి జరగడం ఇది రెండోసారి.దక్షిణ సూడాన్‌లో 2018 శాంతి ఒప్పందం ఉల్లంఘనలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఇలాంటి హింసాత్మక ఘటనలు సాధారణమయ్యాయని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ గనుల తవ్వకాలు, స్థానిక యువత మధ్య విభేదాలు, వివిధ సాయుధ గ్రూపుల ఆధిపత్య పోరు వంటివి తరచూ ఘర్షణలకు దారితీస్తున్నాయి.ఈ ఘటనపై దక్షిణ సూడాన్ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. అయితే, దేశ మైనింగ్ మంత్రిత్వ శాఖ ఈ దాడిపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఈ దాడి దేశంలోని బలహీనమైన శాంతి ప్రక్రియకు మరింత విఘాతం కలిగిస్తుందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

# ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం. రైతులకు లాభం చేకూర్చడమే కాదు..పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం అని అన్నారు.పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పునరుద్ఘాటించారు. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పార్టీల సమస్య కాదు. 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలన్నారు. పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలి. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే.. అది ఎంతకాలమో కొనసాగదు. జాతీయ పార్టీ అయినా, అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు. ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు.ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు.

# ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

(మొదటి పేజీ తరువాయి)

సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు. హైకోర్టుకు వెళ్తే పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆదేశించిందని తెలిపారు.దీపావళి పండుగ తర్వాత నుంచి చాలా ఆందోళనగా ఉన్నామని వట్టినాగులపల్లి బాధితురాలు పల్లవి షా తెలిపారు. మా భూమి ఇవ్వాలని పొంగులేటి మనుషులు కోరినా నిరాకరించామని పేర్కొన్నారు. మేం 50 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం.. మాకు వేరే జాగా వద్దని అన్నామని చెప్పారు. అక్కడిస్తాం.. ఇక్కడిస్తామని మమ్మల్ని ఎంతో మభ్యపెట్టారని తెలిపారు. కిలోమీటర్ ఉన్న కాంపౌండ్ వాల్‌ను రాత్రికి రాత్రే కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశామని తెలిపారు. అదే రోజు రాత్రి 70 మంది గూండాలు వచ్చి మా గార్డులను బంధించారని వాపోయారు. మొబైల్స్ గుంజుకున్నారు. తెల్లవారుజాము వరకు నిర్బంధించారని తెలిపారు. ఇక్కడి నుంచి వెళ్లకపోతే నరికిపారేస్తామని బెదిరించారని అన్నారు. మాకు అండగా ఉన్న పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయించారని తెలిపారు. మాకు అనుకూలంగా హైకోర్టు ఆదేశాలు ఉన్నా కూడా విధ్వంసానికి పాల్పడ్డారని తెలిపారు.

# రాబోయే మూడేళ్లలో రూ.70 వేల కోట్లతో రోడ్లు: మంత్రి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 30 :** హ్యామ్ విధానంలో వేల కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం గ్రామీణ రోడ్లతో రైతులు, విద్యార్థులు, రోగులకు మెరుగైన సౌకర్యాలు జాతీయ రహదారుల విస్తరణతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఊతం గేమ్ ఛేంజర్‌గా మారనున్న ట్రిబుల్ ఆర్, గ్రీన్ ఫీల్ ఎక్స్‌ప్రెస్‌వే అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మన తెలంగాణ/హైదరాబాద్: రాబోయే మూడు సంవత్సరాల్లో 70 వేల కోట్లతో రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి రోడ్లు భవనాలు శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, లక్ష్యాలు గురించి శాసన సభలో ప్రసంగించారు. మంచి రోడ్లు ఉంటే పెట్టుబడులు పెరిగి, ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు. రోడ్ల అభివృద్ధి ద్వారా మార్కెట్ సౌకర్యాలు మెరుగుపడి, పరిశ్రమలు విస్తరించి సమగ్ర ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామీణ రోడ్ల అభివృద్ధితో రైతులకు పంట మార్కెట్‌కు చేరుకునే అవకాశాలు పెరుగుతాయని, విద్యార్థులు విద్య కోసం సులభంగా ప్రయాణిస్తారని, అత్యవసర పరిస్థితుల్లో రోగులు సమయానికి (గోల్డెన్ అవర్ లో) ఆసుపత్రులకు చేరుకోవచ్చని వివరించారు.యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు. దేశంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. మోర్త్ లెక్కల ప్రకారం 2025 సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 4.5 లక్షల రోడ్డు ప్రమాదాల్లో, 1.6 లక్షల మంది మరణించారని తెలిపారు. రాష్ట్రంలో 22,441 ప్రమాదాలు జరిగి 6,221 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. డబ్బు పోతే తిరిగి వస్తుందని, ప్రాణం పోతే తిరిగి రాదని అన్నారు. రోజుకు సగటున 18 నుండి 20 మంది మరణించడం విచారకరమని, ఇందులో ఎక్కువగా యువతే ఉండటం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. ఇటీవల చేవేళ్ల–, మీర్జాగూడ వద్ద జరిగిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువతులు మృతి చెందడం తీవ్ర విషాదకరమని మంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు.

# సన్నబియ్యం పథకం క్రెడిట్ సీఎం రేవంత్ రెడ్డిదే

- అవే బియ్యంతో ప్రజాప్రతినిధులకు లంచ్: ఉత్తమ్



**హైదరాబాద్,మార్చి 30 :** సన్నబియ్యం పథకం క్రెడిట్ సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఇవాళ్టి(మార్చి 30)తో సన్నబియ్యం పంపిణీ పథకానికి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా అసెంబ్లీ హాల్ లో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు కలిసి లంచ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్..సన్నబియ్యం ఆలోచన రేవంత్ రెడ్డిదేనన్నారు. రూ. 14560 కోట్లు సన్నబియ్యం కోసం ఖర్చుచేశామని చెప్పారు.ఇపుడు పేదలు కడుపునిండా తింటున్నారని అన్నారు. 86 శాతం మంది జనాలకు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. ఫుడ్ సెక్యూరిటీ చట్టానికి తెలంగాణలో న్యాయం చేస్తామన్నారు. ఎంత ఖర్చైనా సన్నబియ్యం పథకం కొనసాగిస్తామని తెలిపారు. రైతుల ఖాతాలో ఇప్పటి వరకు రూ. 40 వేల కోట్లు వేశామన్నారు ఉత్తమ్. ధాన్యం డబ్బులు 48 గంటల్లో రైతులకువేస్తున్నామని తెలిపారు.అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తున్నామన్నారు.

# బీహార్ శాసనమండలికి నితీశ్ కుమార్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎన్నిక అనంతరం రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా నితీష్ కుమార్ శాసనమండలికి రాజీనామా చేశారు. రాజ్యసభకు ఎన్నికైన 14 రోజుల్లో నితీష్ శాసనసభ సభ్యత్వాన్ని వదులుకున్నారు. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కూడా బీహార్ శాసనమండలికి రాజీనామా చేశారు. ఆయన కూడా మార్చి 16న రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన కూడా శాసనమండలికి రాజీనామా చేశారు. కాగా, 2005లో ఎన్‌డిఎ కూటమి తరపున నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఇక బిజెపికి మద్దతుగా, ఆ తర్వాత ఆ పార్టీని వ్యతిరేకిస్తూ మహాగట్బంధన్ వైపు మద్దుతుగా నిలిచి తన సిఎం పదవిని కాపాడుకున్నారు. 2013, 2017, 2022, 2024లో పార్టీలు మారుతూ సిఎంగా కొనసాగారు. 2025లో అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రికార్డు స్థాయిలో విజయం సాధించి పదవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు.

# మావోయిస్టు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్..

**అమరావతి,మార్చి 30 :**

మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు చెల్లూరి నారాయణ రావు సహా తొమ్మిది మంది ఎపి డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయారు. వీరి లొంగు బాటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నక్సల్స్ రహిత రాష్ట్రంగా మారిందని డిజిపి ప్రకటించారు. లొంగిపో యిన మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధ డంప్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. మావోయిస్టు పార్టీలో అత్యంత కీలక నేత, ఆంధ్రాఒడిశా సరిహద్దు (ఏవోబి) స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి చెల్లూరి నారాయణరావు అలియాస్ సోమన్న పోలీసుల ఎదుట లొంగిపోయారు.

# ప్రధాని మోడీ ఫొటో పెడతాం: సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ఈ వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తే.. పథకంపై ప్రధాని నరేంద్ర మోడీ ఫొటో పెడతామని సిఎం చెప్పారు. సోమవారం విలేకరులతో ఇష్టాగోష్టిగా సిఎం రేవంత్ మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకం బాగుంది కాబట్టి దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టాలని తాను ఇదివరకే కేంద్రాన్ని కోరానని తెలిపారు. రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ సన్న బియ్యం పండించాలని రైతులను ప్రోత్సహించేందుకు క్వింటాల్‌కు ఐదు వందల రూపాయలు చెల్లిస్తున్నామని సిఎం అన్నారు. 3 కోట్ల 39 లక్షలు అంటే 86 శాతం తెలంగాణ ప్రజలు సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆయన వివరించారు. భవిష్యత్తులో ఇది 90 శాతం కూడా కావచ్చని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# కేరళలో ఎల్‌డిఎఫ్‌లో బిజెపి కుమ్మక్కు

(మొదటి పేజీ తరువాయి)

సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ మాట్లాడుతూ, కేరళలో యూడీఎఫ్ ఉండకూడదని బీజేపీ కోరుకుంటోందని, ఎందుకంటే కాంగ్రెస్‌కు మాత్రమే జాతీయ స్థాయిలో బీజేపీని సవాలు చేయగలిగే శక్తి ఉందనే విషయం వాళ్లకు బాగా తెలుసునని అన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్ఎస్‌తో తాము సైద్ధాంతిక పోరాటం చేస్తున్నామని తెలిపారు. విపక్ష నేతలను సెంట్రల్ ఏజెన్సీలు టా÷–గ్గ్÷ట్ చేస్తున్నాయని, కానీ ఎల్డీఎఫ్‌పై మాత్రం ఎలాంటి దర్యాప్తులు ఉండవని రాహుల్ విమర్శించారు. తనపై 36 కేసులు పెట్టారని, 55 గంటల సేపు నిర్వరామంగా ప్రశ్నించారని అన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్‌పై మాత్రం ఎలాంటి చర్యలు లేవన్నారు. ప్రధాని మోదీ ఎక్కడికి వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని, కానీ ఇటీవల పాలక్కాడ్ పర్యటనలో శబరిమల అంశాన్ని లేవనెత్తడం మరిచిపోయారని రాహుల్ విమర్శించారు. శబరిమలలోని అయ్యప్ప ఆలయంతో ముడిపడి ఉన్న అంశంపై మాట్లాడకపోవడం ద్వారా బీజేపీ, ఎల్డీఎఫ్ కలిసి పనిచేస్తున్నట్టు స్పష్టమవుతోందన్నారు. యూడీఎఫ్ అధికారంలోకి వస్తే ఆలయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మావోయిస్టు రహిత ప్రాంతంగా బస్తర్


(మొదటి పేజీ తరువాయి)

మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వెల్లడించారు. బస్తర్‌లో ఆదివాసీలకు ప్రస్తుతం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. అభివృద్ధి దిశగా బస్తర్ ప్రాంతం ముందుకెళ్తోందని తెలిపారు.అలాగే మావోయిస్టుల లొంగుబాటుకు నేడు (మంగళవారం) చివరి తేదీ అని, అభివృద్ధి లేదంటూ ఆయుధాలు పట్టుకోవడం సరికాదని అమిత్‌షా హితవు పలికారు. కాంగ్రెస్ హయాంలో విలీన ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారని, వారి పాలనలోనే గిరిజన ప్రాంతాలు ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు. గిరిజనులను 60ఏండ్లపాటు కాంగ్రెస్ విస్మరించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ నిర్వాకం వల్లే దేశంలో మావోయిస్టులు పెరిగారని, 12 రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆయన మండిపడ్డారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తమ వల్లే నక్సల్స్ విముక్త భారత్ సాధ్యమవుతోందని తెలిపారు.

# ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం

**వాషింగ్టన్,మార్చి 30 :**ఇరాన్ వీలైనంత త్వరగా ఒప్పందం చేసుకుని, హర్మూజ్ జలసంధిని తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. త్వరగా ఒప్పందం కుదుర్చుకోకపోతే.. ఇరాన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని తుడిచిపెట్టేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈమేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ఇరాన్‌లో మా సైనిక కార్యకలాపాలను ముగించేందుకు తీవ్రమైన చర్చలు జరుపుతున్నాం. ఇప్పటివరకు గొప్ప పురోగతి లభించింది. కానీ.. ఏ కారణాలతోనైనా త్వరలో ఒప్పందం కుదరకపోతే, హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే.. ఇరాన్‌లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని, అన్ని డీశాలినేషన్ ఎలాంట్లను పేల్చివేసి.. సర్వనాశనం చేస్తాం. 47 ఏళ్ల భయంకర పాలనలో ఇరాన్ చేతిలో హతమైన ఎంతోమంది అమెరికన్ సైనికులు, ఇతరుల పేరిట ప్రతీకారంగా ఈ దాడులు చేపడతాం' అని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పాలనలోనూ ఉద్యమకారులకు న్యాయం జరగడం లేదు: విజయశాంతి ఆవేదన



**హైదరాబాద్ మార్చి 30 :** ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమంపై శాసనమండలిలో ఎంఎల్‌సి విజయశాంతి తన గళం వినిపించారు. ప్రభుత్వంపై ఉన్న బాధ్యతను గుర్తు చేస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. సోమవారం ఆమె సభలో మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారులు లేకపోతే, ఇవాళ రాష్ట్రంలో ముఖ్యమంత్రులు కానీ, మంత్రులు కానీ ఉండేవారా? అని ప్రశ్నించారు. పదవుల కంటే ముందు వారి త్యాగాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలతో పాటు వివిధ సందర్భాల్లో ఉద్యమకారులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం తప్పనిసరిగా నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

# జియో కోఆర్డినేషన్లతో హద్దులు నిర్ణయించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**





**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 30( పీపుల్స్ న్యూస్)**రామచంద్రపూర్ గ్రామంలోని భూములకు జియో కోఆర్డినేషన్ తో హద్దులు నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. సోమవారం మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సర్వేర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామచంద్రపూర్ గ్రామంలో రీ సర్వే చేపడుతున్న 10580 ఎకరాల భూమిని క్షుణ్ణంగా సర్వే చేయాలని, ప్రతి రైతు భూములను సర్వే నిర్వహించి జియో కోఆర్డినేషన్ ద్వారా హద్దులు నిర్ణయించాలని తెలిపారు.సర్వేయర్లు రైతులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సర్వే పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, తాసిల్దార్ విజయభాస్కర్ , సర్వే ఏడి కుసుమ కుమారి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సతీష్ చంద్ర,ఆర్ ఐ విజేందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు


# అపరమేధావి దివ్యమూర్తికి మహేష్ ఫ్యాన్స్ శాలువాతో ఘనంగా సన్మానం



**ఖమ్మం /మార్చి 30/(పీపుల్స్ న్యూస్ ):** అపరమేధావి డా. దివ్యమూర్తికి నేలకొండపల్లిలో సోమవారం నాడు మహేష్ ఫ్యాన్స్ ఘనంగా సన్మానించారు. గుగ్గిళ్ళ దివ్యమూర్తి యొక్క ప్రతిభను చూసి ఈ సన్మానం చేస్తున్నట్లు మహేష్ ఫ్యాన్స్ కందుల మహేష్ మరియు వంగూరి సూర్య తెలియజేశారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు 130 వేదికల మీద సన్మానం జరిగిందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, అజయ్ తండ మాజీ సర్పంచ్ బానోతు శంకర్ నాయక్, మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పొట్లాపురం పంప్ హౌస్ ద్వారా ములుగు మండలం లోని 14 గ్రామ పంచాయతీల రైతులకు సాగునీరు ఇవ్వాలి.

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం.**
**ములుగు జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి.**
**ఎండి అంజాద్ పాషా. జిల్లా కార్యదర్శి**






**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 30 (పీపుల్స్ న్యూస్)**
ములుగు మండలంలోని పొట్లాపూర్ సాగునీటి పంప్ హౌస్ ద్వారా. ములుగు మండలంలోని 14 గ్రామపంచాయతీలు అయిన ములుగు నుండి అంకన్న గూడెం వరకు. అన్ని చెరువులకు కుంటలకు సాగునీరు అందించాలని మరియు ములుగు నుండి లక్నవరం చెరువులోనికి ఉన్న ఎస్సారెస్పీ కాలువ ద్వారా పొట్లాపురం పంప్ హౌస్ నుండి సాగునీరు అందించాలని. సుమారు 15 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలని. ములుగు జిల్లా అదనపు కలెక్టర్ కు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ములుగు జిల్లాలోని ములుగు మండలంలోని ఏజెన్సీ ఇతర గ్రామాల ఆయకట్టు కు సాగునీరు లేక ప్రతి సంవత్సరం అక్టోబర్ మాసంలో వర్షాలు పడనిచో ఒక్క పంట కూడా చేతికి రాని పరిస్థితి ఉందన్నారు. ములుగు మండలంలో వర్షాధారంపైనే రైతాంగం ఆధారపడి వివిధ రకాల పంటలు పండిస్తున్నారు. కావున తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చొరవచేసి అధికారులు సమగ్రమైన సర్వే చేసి ములుగు మండలంలోని 14 గ్రామపంచాయతీ లోని అన్ని చెరువులకు అన్ని గుంటలకు పొట్లాపురం పంప్ హౌస్ ద్వారా సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని. రామప్ప నుండి లక్నవరం కాలువ పనులను ప్రారంభించాలని. అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ వినతి పత్రం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల నాయకులు మంకిడి కృష్ణయ్య పోరిక మంజు నాయక్ మేడుదుల ఓదెలు. రాజయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసం పోలీసుల ప్రత్యేక చొరవ

**ప్రజా సేవలో పోలీస్ శాఖ మరో ముందడుగు**
**పసరలో భారీ స్థాయిలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం**
**500 మందికి సేవలు,**
**300 మందికి కళ్ల అద్దాలు పంపిణీ**
**ములుగు డీఎస్పీ కిషోర్**








**(పసర )ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 30 (పీపుల్స్ న్యూస్)**ములుగు జిల్లా, పసర లో సోమవారం.రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్లో భాగంగా పసరలో ఉచిత కంటి చూపు వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు, డీఎస్పీ కిషోర్ సూచనలతో, సీఐ దయాకర్ పర్యవేక్షణలో పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. పసరలోని ఎస్ఎస్ గార్డెన్స్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వరంగల్ వైద్య నిపుణుల బృందం సహకారం తో. ఈ శిబిరంలో సుమారు 560 మంది డ్రైవర్లు, వాహన యజమానులు, యువత, వృద్ధులు,గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల అనంతరం 300 మందికి ఉచితంగా కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. మరో 200 మంది రోగులను ప్రత్యేక వైద్య పరీక్షలు శస్త్రచికిత్సల కోసం ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగింది. ఈ కారకానికి ముఖ్యఅతిథిగా ములుగు డిఎస్పి కిషోర్ సార్. పసర సిఐ దయాకర్ సార్ ఎస్ ఐ తాజుద్దీన్ సార్ లు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్లు కంటి ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. సరైన చూపు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.శిబిరం నిర్వహణలో పోలీస్ సిబ్బంది, వైద్య బృందం సమన్వయంతో సేవలు అందించగా, ప్రజలు పెద్ద ఎత్తున స్పందించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. కంటి వైద్య పరీక్ష శిబిరానికి హాజరైన వారికి భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ కిషోర్. సి ఐ. దయాకర్. ఎస్ ఐ లు తాజుద్దీన్. కమలాకర్. జగదీష్. పస్రా నార్లాపూర్ తాడువాయి పిఎస్ఐలు. ఆంజనేయులు. సతీష్.శరత్. సిబ్బంది.స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్. వైద్యులు కల్పన . శ్రీజ. వైద్యసిబ్బంది. పోలీస్ సిబ్బంది డ్రైవర్ లు వాహన యజమానులు వృద్ధులు యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల ఇళ్లపై పోలీసుల దాడులు -- బాలానగర్‌లో పెద్ద ఎత్తున నిరసనలు

**-- కార్మిక గొంతుకలపై ఉక్కుపాదం --**
**సిఐటియు నేతృత్వంలో భారీ నిరసనలు**
**-- హక్కుల కోసం పోరాటం చేస్తే 'దాడులా'? ప్రశ్నిస్తే నిర్బంధాలా?**
**-- సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**




**బాలానగర్ మార్చి 31 ( పీపుల్స్ న్యూస్)**ఆశాల తమ న్యాయమైన హక్కుల కోసం గళమెత్తుతున్న ఆశా వర్కర్లు, కార్మిక నాయకులపై పోలీసులు చేపడుతున్న చర్యలు తీవ్ర ఆగ్రహాన్ని రేపుతున్నాయి. అర్ధరాత్రి వేళల్లో ఇళ్లపై దాడులు, అక్రమ నిర్బంధాలు జరుపుతున్నారని ఆరోపిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బాలానగర్ మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు."ఇది ప్రజాస్వామ్యమా? లేక నిరంకుశ పాలనా?" నిరసనలో పాల్గొన్న నాయకులు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ "కార్మికులను ఖైదీల కంటే హీనంగా చూస్తున్నారు" "అర్ధరాత్రి ఇళ్లపై దాడులు ఏ ప్రజాస్వామ్యంలోనూ అనుమతించబడవని మండిపడ్డారు. ఇళ్లపై పోలీసుల దాడులు – – మహిళల్లో భయాందోళన నిద్రలో ఉన్న మహిళా వర్కర్ల ఇళ్లకు పోలీసులు వెళ్లడం చుట్టుపక్కల వారిని విచారించడం అద్దె ఇళ్ల యజమానులు ఒత్తిడి చేయడం, ఇవన్నీ ఆశా వర్కర్లలో తీవ్ర భయాందోళనలకు దారితీస్తున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే అరెస్టులా? హక్కులు అడిగితే నేరమా? ప్రభుత్వాన్ని నిలదీస్తూ నాయకులు ప్రశ్నించారు. హక్కుల కోసం పోరాటం చేయడం తప్పేనా? గళమెత్తితే అక్రమ అరెస్టులా?"నిర్బంధాలతో ఉద్యమాలను అణగదొక్కలేరు" అని స్పష్టం చేశారు. ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని నాయకులు హెచ్చరించారు. పోలీసుల వేధింపులు ఆగకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్బంధాలకు భయపడేది లేదు. అవసరమైతే మరింత తీవ్రమైన పోరాటాలు"భయపెట్టే ప్రయత్నాలు తిరుగుబాటుకే దారి తీస్తాయి" అని గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనిత, సబియా, భాగ్యలక్ష్మి, రేవతి, సోమలత, విజయలక్ష్మి, పుష్ప తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆశా వర్కర్లపై జరుగుతున్న చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, వెంటనే అక్రమ నిర్బంధాలు ఆపాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. బాలానగర్‌లో మొదలైన ఈ నిరసనలు రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి

**గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**






**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 30 (పీపుల్స్ న్యూస్)**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామసభల నిర్వహణపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి,ప్రజలకు వివరించాలని అన్నారు.గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి పినిపించాలని ఆదేశించారు.ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపి డి ఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు.గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు.ఈ సమావేశం లో ఆర్డిఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ఎంపి డి ఓ లు, ఎంపి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ఏటూర్ నాగారం ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్.**




**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 30 (పీపుల్స్ న్యూస్)**ప్రజల సమస్యల పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకోవాలని దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి –గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమం లో స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు.ప్రజావాణి – గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి భూ సమస్యలకు 32, ఇందిరమ్మ ఇళ్లకు 09, పెన్షన్ 32, ఉపాధి కల్పన 01,ఇతర సమస్యలు 22, మొత్తం 96 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రజా సమస్యల దరఖాస్తులను నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగం పెంచేలా చూడాలని, బిల్లుల చెల్లింపు లలో అలసత్వం వహించకూడదని పేర్కొన్నారు. ఎల్పిజి గ్యాస్, పెట్రోల్, డీజిల్ అక్రమంగా నిలువ చేసుకోకుండ అధికారులు తనిఖీలు చేపట్టాలని, ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, డి ఎం హెచ్ ఓ వేణుగోపాలరావు, డిపిఓ వెంకయ్య, డీఈవో సిద్ధార్థ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు,ఎంపి ఓ డి లు, ఎంపి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# తత్వ స్కూల్ ఆధీనంలోఉన్న స్థలంలో పార్కు..!?

ప్రజా అవసరాల కోసం ఉపయోగపడాలంటూ ఉన్న స్థానికులు. - రెండు ఎకరాల 32 గుంటలు స్వాధీనం చేసుకోవాలి





**కుత్బుల్లాపూర్ : మార్చి 30 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణకు గురై నిర్మాణాలు చేపడుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం చూస్తూ ఉన్నారే చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని కుత్బుల్లాపూర్ ప్రజలు ఆరోపిస్తున్నారు. వందల కోట్ల రూపాయల విలువైన భూములు మాయం చేసిన తత్వ గ్లోబల్ పాఠశాలపై రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించే ప్రభుత్వ యంత్రాంగం మరి తత్వ గ్లోబల్ స్కూల్ కబ్జా చేసిన సుమారు 2 ఎకరాల 32 గుంటలు అధికారులకు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు కార్పొరేట్ సంస్థలకు వెన్నుదన్నుగా ఉంటూ కాసులకు కక్కుర్తి పడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.


**చుట్టూ ప్రహరీ... లోపల పార్కింగ్.!**
బాలాజీ లేఔట్ సమీపంలోని సర్వేనెంబర్ 127 ప్రాంతంలో ఉండే ఈ తత్వ గ్లోబల్ స్కూల్ కొందరు పెద్దలను, మరికొందరు రెవెన్యూ అధికారులను మేనేజ్ చేసినట్లు తెలుస్తోంది.




కాగా 2ఎకరాల 32 గుంటలను అక్రమంగా ఆక్రమించి దాని చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేసి యదేచ్ఛగా పాఠశాలకు సంబంధించిన అవసరాలకు వాడుకుంటున్నారు. ఇంత బహిరంగంగా కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి ఆవిరైపోతున్నప్పటికీ అధికారులు దీనిపై ఎందుకు దృష్టి సారించలేదని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే... చర్యలు తప్పవు అన్న హైడ్రా మరి ఇక్కడ అక్రమంగా తత్వ గ్లోబల్ స్కూల్ ఆక్రమించిన స్థలంపై ఎందుకు మౌనం వహిస్తుందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చట్టాలు ఉన్నవారికి ఒకలా... లేని వారికి ఒకలా ఉంటాయా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**ప్రజల అవసరాల కోసం వినియోగించాలి.**
ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేసి దర్జాగా వారి అవసరాలకు వాడుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, కబ్జాకు గురైన రెండు ఎకరాల 32 గుంటల స్థలాన్ని ప్రభుత్వం ఆధీనంలో తీసుకొని, ఆ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్స్, పార్క్, ఓపెన్ జిమ్ వంటి వాటిని నిర్మిస్తే స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజల పేర్కొంటున్నారు. బాధ్యత కలిగిన అధికారులుగా తత్వ స్కూల్ అక్రమించిన స్థలాన్ని తిరిగి ప్రభుత్వం తీసుకునేందుకు చేయవలసిన చర్యలను త్వరితగతిన ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే ఎన్నో ఏళ్లుగా సదరు తత్వ గ్లోబల్ స్కూల్ ప్రభుత్వ భూమిని దర్జాగా వాడుకున్నందుకుగాను.. వారికి ప్రభుత్వం కొంత జరిమానా విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజల భావిస్తున్నారు. లేదంటే మరొకరు ఇలాంటి ఘటనలకు పాల్పడే అవకాశం ఉందని గుర్తు చేస్తున్నారు. బాధ్యత కలిగిన పాఠశాల ఇలాంటి కబ్జాలకు పాల్పడటం పై స్థానికంగా ప్రజల్లో పెద్ద దుమారం రేగుతోంది. ఇప్పటికైనా అధికారులు తక్షణమే తత్వ గ్లోబల్ స్కూల్ ఆక్రమించిన స్థలాన్ని తిరిగి ప్రభుత్వం చేతుల్లో తీసుకోవడంతోపాటు, ప్రహరీ గోడను కూల్చివేసి, చుట్టూ ఫెన్సింగ్ వేసి ప్రజా అవసరాల కోసం వినియోగించాలని ప్రజలు కోరుతున్నారు.

## మంత్రి పొంగులేటిని తక్షణమే బర్తరఫ్ చేయాలి



**హైదరాబాద్, మార్చి 30:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. సోమవారం ఉదయం గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన మంత్రి పొంగులేటి అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. ప్రభుత్వానికి కట్టాల్సిన డబ్బులు కట్టకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ మైనింగ్ అక్రమాలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. మంత్రి పొంగులేటి అవినీతి మొత్తం సాక్ష్యాలతో సహా హరీశ్ రావు బయటపెట్టారని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం దుర్మార్గ వైఖరితో బీఆర్ఎస్ శాసనసభ్యులను సస్పెండ్ చేసిందని మధుసూదనాచారి మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను కాజేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటున్నామని పదే పదే చెబుతోందని.. కానీ ఓబులాపురం మైనింగ్ కేసులో అక్రమాలు జరిగాయని చెప్పడంతో నాగం జనార్ధన్ రెడ్డితో సభా సంఘం వేశారని గుర్తు చేశారు. అదే విధంగా పొంగులేటి అక్రమాలపై కూడా సభా సంఘం వేయాలని మధుసూదనాచారి డిమాండ్ చేశారు. ఉదయం గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ శాసనమండలి సభ్యులు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డుల ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. మంత్రుల అవినీతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపించాలని డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలంటూ ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. వాణి దేవి, మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, తక్కిలపల్లి రవీందర్రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నిరసనలో పాల్గొన్నారు.


## తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థలకు పలు సిఫారసులు




**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల కార్యకల పాలు, లాభ నష్టాలపై కాగ్ నివేదిక విడుదల అయింది. 2023 మార్చి వరకు పబ్లిక్ సెక్టార్ పనితీరుపై కంప్రోల్టర్ అండ్ ఆడిటింగ్ జనరల్ (కాగ్) కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో మొత్తం 83 ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నట్టు, వాటిలో 16 సంస్థలు మూతపడినట్టు లేదా లిక్విడేషన్‌లో ఉన్నట్టు నివేదిక వెల్లడించింది. మిగిలిన 67 సంస్థల్లో 49 ఖాతాలు సమర్పించ డంలో ఆలస్యం చేశాయని పేర్కొంది. దీంతో కేవలం 18 సంస్థల పనితీరే విశ్లేషణకు తీసుకున్నట్టు కాగ్ వెల్లడించింది. విశ్లేషణకు తీసుకున్న 18 సంస్థల్లో 11 నష్టాల్లో ఉన్నాయని, కేవలం 6 సంస్థలు మాత్రమే లాభాల్లో ఉన్నాయని కాగ్ తెలిపింది. తొమ్మిది సంస్థల నెట్ విలువ పూర్తిగా నష్టాలతో కరిగిపోయినట్టు వెల్లడించింది. 71 సంస్థలు సమయానికి ఖాతాలు సమర్పించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. 15 సంస్థల్లో 9 స్వతంత్ర డైరెక్టర్ల నియామకం చేయలేదని, ఎక్కడా ఇండిపెండెంట్ డైరెక్టర్ల సమావేశాలు నిర్వహించలేదని పేర్కొంది.

# జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి





### డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి

**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 30 (పీపుల్స్ న్యూస్):**జనగణన-2027 మొదటి విడతలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జనగణన సంచాలకులు భారతి హోళీకేరి సూచించారు.సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జనగణన, ఇండ్ల గణన, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులందరూ పూర్తి అవగాహనతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గణన చేపట్టాలని సూచించారు.
దేశంలో తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. సన్నాహక చర్యలను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని, గణన ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, ప్రతి 300 ఇళ్లకు లేదా 750--800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించాలని తెలిపారు. హౌస్ లిస్టింగ్ బ్లాకులను సిద్ధం చేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, జిల్లాలో జనగణన-2027 మొదటి విడత ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమన్వయంతో సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సూపరిండెంట్ మంజుల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## అమరావతిని రాజధానిగా ఒప్పుకుంటున్నారా?... వైసీపీకి హోంమంత్రి సూటి ప్రశ్న



**విజయనగరం, మార్చి 30:** ఏపీలో లా అండ్ ఆర్డర్ విషయంలో పటిష్టంగా పని చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈవిటీజింగ్ జరగకుండా శక్తి టీమ్స్ పని చేస్తున్నాయని తెలిపారు. సోమవారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మూలపేట పోర్టు 70 శాతం కంప్లీట్ చేసింది కూటమి ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. ప్రతీ విషయంలో క్రెడిట్ చోరీ కొట్టాలని వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. 'మాది పని చేస్తున్న ప్రభుత్వం.. వాటాలు అడగని ప్రభుత్వం' అని తేల్చిచెప్పారు.గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చాలా ప్రాజెక్టులను ఎత్తేసిన పరిస్థితి ఏర్పడిందని అనిత విమర్శించారు. వైసీపీ వాళ్ళు వాటాలు, భాగస్వామ్యం అడిగారు కాబట్టి చాలా ప్రాజెక్టులు వెనక్కి వెళ్ళిపోయాయన్నారు. రాజధాని అమరావతిపై మండలిలో కూడా తీర్మానం చేయాలని వైసీపీ నేతలు చెబుతున్నారని... అసలు ఇంతకీ వారు రాజధానిగా అమరావతిని ఒప్పుకుంటున్నారా లేదా... సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ స్వాగతిస్తే ఎందుకు అసెంబ్లీకి రావట్లేదని నిలదీశారు. 'ప్రాజెక్టుల కోసం ఏ రైతు కూడా కన్నీరు కారుస్తూ భూమి ఇవ్వకూడదు. అది మా పాలసీ' అని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అహర్నిశలు కష్టపడుతున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## ఎస్టీ హాస్టల్‌లో దారుణం.. మద్యం మత్తులో విద్యార్థులపై రెచ్చిపోయిన సిబ్బంది..



**జగిత్యాల:** జిల్లా కేంద్రంలోని ఎస్టీ గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్‌లో దారుణ ఘటన వెలుగు చూసింది. హాస్టల్ సిబ్బంది కామాటి శ్రీనివాస్ ప్రతి రోజూ మద్యంమత్తులో విధులకు హాజరవుతూ విద్యార్థులను చిత్రహింసలకు గురి చేస్తున్నాడు. తాగిన మత్తులో బాలురను తిడుతూ ఇష్టమట్నచ్చినట్లు ప్రవర్తిస్తున్నాడు. చీపురు తీసుకుని మరీ విద్యార్థులపై దాడి చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నాడు. అతని వేధింపులు భరించలేక వీడియో తీసిన చిన్నారులు సోషల్ మీడియాలో పోస్టు చేశారు.ఈ వీడియో వైరల్ కావడంతో విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. ప్రభుత్వ సహకారంతో పేద విద్యార్థులు చదువుకుందామని హాస్టళ్లలో చేరుతుంటే.. ఇలా వేధింపులకు పాల్పడడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు ఘటనపై వెంటనే స్పందించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, తాళ్ల ధర్మారం నుంచి జగిత్యాలకు డిప్యుటేషన్‌పై కామాటి శ్రీనివాస్ వచ్చారు.

## తెలంగాణ జిల్లాల్లోనూ రియల్ ఎస్టేట్ హవా.. హైదరాబాద్‌కు దీటుగా ప్రాపర్టీ ధరలు




**హైదరాబాద్ :**రియల్ ఎస్టేట్ హవా కేవలం హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్ పరిసరాలకే పరిమితం కావడం లేదు. తెలంగాణలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ రియల్ ఎస్టేట్ వేగంగా పుంజుకుంటోంది. ఒకప్పుడు రాజధాని హైదరాబాద్ నగరానికే మాత్రమే పరిమితమైన భారీ ప్రాజెక్టులు ఇప్పుడు జిల్లాల వైపు చేస్తూన్నాయి. దీంతో రాష్ట్ర స్థిరాస్తి ముఖచిత్రమే మారిపోతుంది. తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ ( గణాంకాల ప్రకారం.. ప్రస్తుతం ప్రధాన జిల్లాల్లో సుమారు 1000 నివాస ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. ఇందులో రాష్ట్ర రెండో రాజధానిగా భావించే వరంగల్ 350 ప్రాజెక్టులతో అగ్రస్థానంలో నిలిచింది. ఇక్కడ ధరలు కూడా హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాలకు ధీటుగా పెరుగుతున్నాయి. వరంగల్‌లో డబుల్ బెడ్ రూం ఫ్లాట్ ధర రూ.50 లక్షల నుంచి రూ. 60 లక్షల వరకు ఉండగా.. 3దీఎఖ ధర రూ.80 లక్షల నుంచి రూ.1.2 కోట్ల వరకు పలుకుతోంది.గేటెడ్ కమ్యూనిటీల్లో గజం స్థలం ధర బాలసముద్రం, హంటర్ రోడ్ వంటి ప్రాంతాల్లో రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు చేరుకుంది. సుమారు 500 యూనిట్ల కంటే ఎక్కువ ఉన్న భారీ గేటెడ్ కమ్యూనిటీలు ఇక్కడ వెలుస్తుండటం విశేషం. క్రెడాయ్ వరంగల్ విభాగం తెలిపిన వివరాల ప్రకారం.. ఈ డిమాండ్‌లో అత్యధికంగా 30 శాతం ఐటీ ఉద్యోగులు, 20 శాతం ఎన్ఆర్ఐల వాటా ఉంది. మిగిలిన వారు స్థానిక వ్యాపారవేత్తలు, తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలనుకునే మధ్యతరగతి ప్రజలు. హైదరాబాద్‌లో పనిచేస్తున్న వరంగల్ వాసులు తమ స్వస్థలాల్లో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. వరంగల్‌తో పాటు కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్‌లలోనూ ప్లాట్లు, అపార్ట్‌మెంట్ ప్రాజెక్టులు వేగంగా విస్తరిస్తున్నాయి. కరీంన గర్‌కు స్మార్ట్ సిటీ హోదా, హైదరాబాద్ హైవేకు ఆనుకుని ఉండటంతో ఇక్కడ చదరపు అడుగు ధర రూ.4 వేల నుంచి రూ.4,500 వరకు ఉంది. అవసరాలకు తగ్గట్టుగా కొత్తగా వెంచర్లు వెలుస్తున్నాయి. ఒకప్పుడు కేవలం భూముల విక్రయానికే పరిమితమైన జిల్లాల రియల్ ఎస్టేట్ ఇప్పుడు విల్లా ప్రాజెక్టులు, హై-రైజ్ అపార్ట్‌మెంట్ల స్థాయికి చేరింది. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న ఈ వృద్ధి.. కేవలం హైదరాబాద్‌పై భారాన్ని తగ్గించడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుస్తోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు.

## అన్నదాతలను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు: మంత్రి నాదెండ్ల హెచ్చరిక.



**నెల్లూరు:** జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన విజయవంతంగా సాగుతోంది. కోవూరు మండలం ఇనమడుగులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి.. అనంతరం గూడూరు మండలం పేడూరు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పేడూరు ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలోని వ్యవసాయ రైతుల సదస్సుకు మంత్రి నాదెండ్ల, ఎమ్మెల్యే సోమిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పలు అంశాలపై వారికి భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలకు ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తేవాలన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్నదాతలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇస్తున్నామని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో కేంద్రాలను రైతులకు అనుకూలంగా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అన్నదాతలు, ప్రభుత్వానికి రైస్ మిల్లర్లు వారధి వంటి వారని.. రైతును దోపిడీ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.తూకాల్లో ఎక్కువ ధాన్యం తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని.. అన్నదాతలను దోపిడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నాదెండ్ల చెప్పారు. న్యాయబద్ధంగా పారదర్శకంగా రైతుకు గిట్టుబాటు ధర వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. సమస్యలు ఉంటే వాట్సాప్‌లో మెసేజ్ పెట్టాలని, అధికారులకూ చెప్పాలని రైతన్నలకు మంత్రి సూచించారు. సమస్యలను బాధ్యతగా తీసుకుని తొలగిస్తామని.. మీ సమస్యలు తెలుసుకునేందుకు ఇక్కడికి వచ్చినట్లు మంత్రి చెప్పుకొచ్చారు. జాతీయ ఉపాధి పథకం కింద గ్రామాల్లో ధాన్యం కల్లాలు ఏర్పాటు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

# 2,50,893 ఇళ్లను పేదలకు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు



**తిరుపతి:** సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట వేదికగా 2.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. 2,50,893 పేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేసి వారితో గృహ ప్రవేశం చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇంత భారీ మట్నత్తంలో గృహ ప్రవేశాలు చేయించడం ఇది రెండోసారి. మట్నదటి విడత కింద 12 నవంబర్ 2025న 3,00,192 ఇళ్లను పంపిణీ చేసింది. తాజాగా నేడు 1,00,875 టిడ్కో ఇళ్లతో పాటు మరో 1,50,018 ఇళ్లను మట్నత్తం 2,50,893 గృహాలను పేదలకు సీఎం చంద్రబాబు సర్కార్ అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..'మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నాం. ఇవాళ 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపుకుంటున్నాం. ఇది ఒక చరిత్ర. మీ అందరిలో ఆనందం చూస్తుంటే, నా జన్మ ధన్యమైందని అనిపిస్తోంది. భవిష్యత్తులో మీకన్నీ శుభాలే జరగాలని, అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. ఒకప్పుడు గుడిసెల్లో ఉండేవారం. ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇవ్వాలని, పక్కా ఇళ్ల నిర్మాణాలకి యుగపురుషుడు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనేది టీడీపీ సిద్ధాంతం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. వ్యవస్థలని అస్తవ్యస్తం చేశారు. అన్నింటినీ సరిచేస్తున్నాం.ధనికవర్గాలు ఉండే మాదిరిగా టిడ్కో ఇళ్లని నిర్మించిన ఘనత టీడీపీదే. మంచి ఇళ్లు కడితే పాడు చేశారు. పేదల పొట్ట కొట్టారు. ఈ ఏడాది చివరికి పది లక్షల ఇళ్లు ప్రజలకి అందివ్వడమే లక్ష్యం. గత ప్రభుత్వం ప్రజావేదిక విధ్వంసంతో మొదలెట్టి రాష్ట్రం మొత్తాన్ని విధ్వంసం చేసింది. ఎక్కడ చూసినా అవినీతి, అధికార దుర్వినియోగం. రూ.174కోట్లు లబ్ధిదారులు కడితే వాటినీ మాయం చేశారు. 82 వేల కుటుంబాలకి ఆ డబ్బును అకౌంట్లలో వేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులని దారి మళ్లించారు. నివాస యోగ్యంకాని స్థలాల్లో ఇళ్లు కట్టించారు. వైజాగ్‌లో ప్యాలెస్ నిర్మించుకున్నారు కానీ పేదలకి ఇళ్లు ఇవ్వడానికి మనసు రాలేదు. అంత పనికిమాలిన ప్రభుత్వాన్ని నేను నా జీవితంలో చూడలేదు.పేదలు ఉండాల్సింది మురికివాడల్లో కాదు. ఇలాంటి టిడ్కో ఇళ్లలో ఉండాలి. మీలో ఆశలు చిగురించాలి. ఇంటి జాగాలేని వారికి జాగా ఇస్తాం. బ్రహ్మాండంగా ఇళ్లు కట్టించి, పేదలకి ఒక ఆస్తి కల్పిస్తాం. ప్రతి ఇంటికీ జచీ+ కనెక్షన్ ఉండాలి. దానికి కూడా రాయితీ ఇస్తాం. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి. ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వాలని పథకం మొదలెడితే దాన్నీ పాడు చేశారు. ప్రతి ఒక్క కుటుంబానికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. ప్రతి ఇంట్లో ఎక్కడికక్కడ విద్యుత్ తయారు చేసుకునే అవకాశం కల్పించాం. ఎస్సీలు, ఎస్టీలకి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకి రూ.20 వేలు రాయితీ ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ఈ ఏడాది 5 లక్షల మంది మహిళలని పారిశ్రామికవేత్తలని చేస్తాం. రాబోయే ఎన్నికల్లో మహిళలకి సీట్లు పెరగబోతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరాన్ని నాశనం చేశారు. గోదావరి పుష్కరాలకంటే ముందుగానే పోలవరాన్ని పూర్తి చేస్తాం.అమరావతిని హైదరాబాద్, చెన్నై కంటే గొప్పగా తయారు చేసే బాధ్యత మేము తీసుకుంటాం. యువతకు ఇదే ఆహ్వానం. టీడీపీలోకి వస్తే అవకాశాలు కల్పిస్తాం. వైసీపీలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రజలకు కోపం రావడం వల్లే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారు. ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు చేస్తాం. బాగా పనిచేయని అధికారులను ప్రజల ముందే నిలదీస్తాం. ప్రజలు మెచ్చేలా నాయకులు, అధికారులు పనిచేయాలి. ఎమ్మెల్యేల పనితీరు బాగాలేకపోతే ఊరుకునేది లేదు. టెక్నాలజీ ఉపయోగించి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం. పెన్షన్ల పంపిణీని రియల్‌టైమ్ మానిటర్ చేస్తున్నాం. బాగా పనిచేస్తున్న అధికారులను అభినందిస్తాం. పనిచేయని అధికారులతో పని చేయించడం మా బాధ్యత' అని అన్నారు.

# చంద్రబాబుకు ఊరట.. మూడు పిటిషన్లు కొట్టేసిన హైకోర్టు, గత ప్రభుత్వ హయాంలో కేసు




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీ హైకోర్టులో ఊరట దక్కింది. గత ప్రభుత్వ హయాంలో ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు అంశంలో మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసును సీబీఐకి అప్పగించాలని, అలాగే గతంలో చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో విచారణను ఏసీబీ కోర్టు నుంచి ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు బదిలీ చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మూడు పిటిషన్లు దాఖలు చేశారు. అయితే ఈ మూడు పిటిషన్లకు విచారణార్హత లేదని హైకోర్టు తెలిపింది.. వాటిని కొట్టివేసింది.ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన ఈ మూడు పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన ఈ పిటిషన్లకు విచారణార్హత లేదని సీఐడీ తరఫున సీనియర్ లాయర్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని, చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని, ఎంపీ ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు ఈ కేసు విచారణను బదిలీ చేయాలని పిటిషనర్ తరఫున న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ కోర్టులో వాదించారు. ఆ తర్వాత సీఐడీ తరఫున వాదనలు వినిపించేందుకు రోహత్గీ సమయం కోరడంతో విచారణ వాయిదా పడింది. ఈ నెల 18న జరిగిన విచారణలో మరోసారి రోహత్గీ వాదనలు వినిపించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో సీఐడీ కేసు దర్యాప్తు పూర్తి చేసిన విషయాన్ని కోర్టుకు వివరించారు ముకుల్ రోహత్గీ. సీఐడీ ఏసీబీ కోర్టులో మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ కింద ఇప్పటికే తుది నివేదిక దాఖలు చేసిందని గుర్తు చేశారు. అలాగే అసాధారణ సందర్భాల్లో మాత్రమే సీబీఐకి కేసుల్ని అప్పగిస్తారని గుర్తు చేశారు. అంతేకాదు చంద్రబాబుకుఅమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో రెండేళ్ల క్రితం బెయిల్ వచ్చిందని రోహత్గీ తెలిపారు. కోర్టు ముందు రికార్డులు ఉన్నప్పుడు బెయిల్ రద్దు ఎలా సాధ్యమన్నారు. అతాగే ప్రజా ప్రతినిధుల కోర్టుకు ఈ కేసును బదిలీ చేయాలని కోరే అర్హత పిటిషనర్‌కు లేదన్నారు.. మూడు పిటిషన్లు కొట్టేయాలని కోరారు. అంతకముందే పిటిషనర్ తరఫున వాదనలు విన్న హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మూడు పిటిషన్లకు విచారణార్హత లేదని కొట్టేసింది.

## ఆళ్ల రామకృష్ణారెడ్డికి హైకోర్టులో చుక్కెదురు.



**అమరావతి, మార్చి 30:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో వైసీపీ నేత, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మూడు పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని, విజయవాడ ఏసీబీ కోర్టు నుంచి ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు కేసును బదిలీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని వైసీపీ నేత పిటిషన్ వేశారు. అలాగే ఈ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి వేర్వేరుగా వ్యాజ్యాలను దాఖలు చేశారు.ఈ పిటిషన్లంటిపై హైకోర్టులో విచారణ జరిగింది. దాదాపు మూడు వారాల పాటు విచారణ జరిగిన అనంతరం సోమవారం) ఉదయం ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ వ్యాజ్యాలన్నింటినీ కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అలాగే వ్యాజ్యాల విచారణార్హతపై కూడా ఇటీవల న్యాయస్థానంలో వాదనలు ముగిశాయి. ప్రభుత్వం తరఫున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఇలాంటి పిటిషన్లకు విచారణార్హత లేదని సిద్ధార్థ లూథ్రా వాదించారు. ఈ వాదనలు పరిగణలోకి తీసుకున్న ఏపీ హైకోర్టు.. ఈ పిటిషన్లకు విచారణార్హత లేదంటూ వేర్వేరుగా దాఖలు చేసిన మూడు పిటిషన్లను డిస్మిస్ చేసింది.

## ఏపీలో నక్సలిజం ఎండ్‌కి వచ్చింది



**విజయవాడ:** విజయవాడలో మావోయిస్టుల లొంగుబాటుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మార్చి 31వ తేదీలోగా నక్సల్స్ లొంగిపోవాలని కేంద్రం ఆదేశించిందని, (సోమవారం)తో ఏపీలో నక్సలిజం ఎండ్‌కి వచ్చిందని డీజీపీ అన్నారు.కేంద్రం హెచ్చరికల తర్వాత చాలా మంది నక్సల్స్ లొంగిపోయారని చెప్పారు. జనజీవన స్రవంతిలో కలవాలని తాము నక్సల్స్‌కు పిలుపు ఇచ్చామని తెలిపారు. నేడు తొమ్మిది మంది వరకు నక్సలైట్లు తమ వద్ద లొంగిపోయారని వెల్లడించారు. 36 ఏళ్లుగా నక్సల్స్ ఉద్యమంలో పని చేసిన నారాయణ రావుతో పాటు తొమ్మిది మంది లొంగిపోయారన్నారు. అరెస్ట్ అయిన వారిలో పోడియం రాజే, కర్తం ఆడమే, ముచ్చిక మాస, మడవి , లక్ష్మణ్, కడితి హుర్రే ఉన్నారని తెలిపారు.

అమరావతి, మార్చి 30: మావోయిస్ట్ ఏఓబీ రాష్ట్ర కమిటీ సభ్యుడు చెల్లూరు నారాయణరావు ఆదివారం ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే. నారాయణరావుతో పాటు ఏఓబీ స్పెషల్ జోనల్, ఏరియా, డివిజనల్ కమిటీకి చెందిన పలువురు సభ్యులు కూడా లొంగిపోయారు. వారు తమ ఆయుధాలను పోలీసులకు స్వాధీనం చేశారు. ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సోమవారం

## పవన్ కళ్యాణ్ సార్ మా బిడ్డ ఆత్మకు శాంతిని చేకూర్చండి



**శ్రీసత్యసాయి జిల్లా:** ఆర్మీ జవాన్ మురళీ నాయక్.. ఆపరేషన్ సిం ధూర్ సమయంలో యుద్ధ క్షేత్రంలో నేలరాలిన తెలుగు బిడ్డ. దేశం కోసం పోరాడుతూ పాతికేళ్లకే అమరుడైన తెలుగు సైనికుడు. మరికొన్ని రోజులలో మురళీ నాయక్ వీరమరణ ం పొంది.. ఏడాది పూర్తి కావొస్తోంది. ఈ నేపథ్యంలో అతని తల్లిదండ్రులు మురళీ నాయక్ వైకుంఠ సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు . మురళీ నాయక్ స్వస్థలం శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని కల్లితండాలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో మురళీ నాయక్ వైకుంఠ సమారాధనకు రావాలంటూ అతని తల్లిదండ్రులు శ్రీరాంనాయక్, తల్లి జ్యోతిబాయి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌న ఆహ్వానించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో షేర్ చేశారు.“ఉండేది ఒక్కడివి.. ఇలాంటి ఉద్యోగం మనకొద్దని చెప్పినా మురళీ నాయక్ వినలేదు. దేశానికి సేవ చేయాలనేదే తన కోరిక అని చెప్పాడు. మిలటరీ డ్రెస్సు ఒక్కరోజైనా వేసుకోవాలని తపనపడ్డాడు. నాకు అనుకోకుండా ఏమైనా జరిగినా.. దేశ ప్రజలు మనతో ఉంటారని చెప్పాడు. ఏప్రిల్ 14వ తేదీన కల్లితండాలో మురళీ నాయక్ వైకుంఠ సమారాధన జరుపుతున్నాం. పవన్ కళ్యాణ్ సార్.. మీరంటే మురళీకి చాలా అభిమానం. ఇష్టం.. మీరు వస్తే మురళీ ఆత్మ శాంతిస్తుంది. తప్పకుండా రండి సర్.. మీ దగ్గరకు ఎలా రావాలో తెలియడం లేదు. అందుకే వీడియో షేర్ చేస్తున్నాం. పవన్ కళ్యాణ్ సార్.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్‌కు మీరు వచ్చి నివాళులు అర్పించాలని కోరుకుంటున్నాం..”అంటూ జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాంనాయక్, జ్యోతిబాయి వీడియోలో కోరారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మారుమూల తండాలో.. ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన మురళీ నాయక్‌కు సైన్యంలో చేరాలనే కోరిక. ఈ క్రమంలోనే 2022 డిసెంబరు 29న అగ్నివీర్ జవానుగా సైన్యంలో చేరారు. 851 లైట్ రెజిమెంట్‌లో విధులు నిర్వహించేవారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో ఆర్మీ అధికారులు మురళీ నాయక్‌ను నాసిక్ నుంచి జమ్మూకశ్మీర్‌కు పిలిపించారు. సరిహద్దుల వద్ద చొరబాటుదారులతో జరిగిన ఎదురుకాల్పుల్లో 2025 మే నెల మొదటి వారంలో మురళీ నాయక్ వీరమరణం పొందారు. చిన్నప్పటి నుంచి దేశభక్తి ఎక్కువగా ఉన్న మురళీ నాయక్.. రైల్వేలో వచ్చిన ఉద్యోగం కూడా వదులుకుని సైన్యంలో చేరారు. అయితే అనుకోని పరిస్థితులలో దేశం కోసం పోరాడుతూ వీరమరణం పొందారు.మురళీ నాయక్‌కు నివాళులు అర్పించేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. అప్పట్లో కల్లితండాను సందర్శించారు. ఆర్మీ జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున రూ. 50 లక్షల సాయం, ఐదెకరాల భూమి ప్రకటించటంతో పాటుగా.. మురళీ నాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు. అలాగే వ్యక్తిగతంగా మురళీ నాయక్ కుటుంబానికి రూ. 25 లక్షల సాయం ఇస్తానని ప్రకటించిన పవన్ కళ్యాణ్.. ఆ మొత్తాన్ని అందించి మాట నిలబెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో మురళీ నాయక్ వైకుంఠ సమారాధనకు రావాలని మురళీ నాయక్ తల్లిదండ్రులు పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానించారు.

# టిడ్కో ఇళ్లు పార్టీలకతీతంగా లబ్ధిదారుల ఎంపిక: విజయవాడ ఎమ్మెల్యేలు






**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 30:** టిడ్కో ఇళ్లలో ఉన్న 10 శాతం వసతులు కూడా సెంట్‌లో కట్టిన ఇళ్లలో లేవని ఎమ్మెల్యే బొండా ఉమ అన్నారు. సోమవారం విజయవాడ సమీపంలోని జక్కంపూడిలో టిడ్కో ఇళ్ల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమ, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.. ఈ ఇళ్ల నిర్మాణం కోసం గత 5 ఏళ్లలో ఎన్నో బాధలు, కష్టాలు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను ఇచ్చామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లు రద్దు చేసుకోమని బలవంతం చేశారని.. కానీ చాలా మంది ప్రజలు వారి అబద్ధపు మాటలు నమ్మకుండా నిలబడ్డారని ఎమ్మెల్యే బొండా ఉమ తెలిపారు.జగన్‌పై ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఫైర్ పర్టీలకు అతీతంగా టిడ్కో ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 2019 – 24 మధ్య జగన్ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని విమర్శించారు. జగన్ వైరస్ వల్ల అన్ని వ్యవస్థలు కుంగిపోయాయని వ్యాఖ్యలు చేశారు. వ్యవస్థలను గాడిలో పెట్టడానికి ఇంత కాలం పట్టిందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వానికి కృతజ్ఞతలు: కలెక్టర్సొంత ఇంటిని సాకారం చేస్తున్న ప్రభుత్వానికి కలెక్టర్ లక్ష్మీశా కృతజ్ఞతలు తెలియజేశారు. రోడ్లు, డ్రైనేజ్, నీటి కల్పించామని చెప్పారు. టిడ్కో ఇళ్లలో విడతల వారీగా ప్రజలు గృహ ప్రవేశాలు చేస్తున్నారని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు

## ప్రైవేట్ బస్సులపై రవాణా శాఖ ఉక్కుపాదం



**అమరావతి, మార్చి 30:** ఏపీలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా రవాణ శాఖ తనిఖీలను ముమ్మరం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా.. ఓవర్ లోడ్‌తో నడుపుతున్న ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాలు, సరిహద్దు చెక్ పోస్టుల వద్ద రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. నిన్న ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 976 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న, నిబంధనలు ఉల్లంఘించిన 193 బస్సులపై కేసులు నమోదు చేసి, భారీగా జరిమానాలు విధించినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రధాన పాయింట్లలో ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. ప్రయాణికుల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కొంతమంది బస్సు యజమానులు ఇష్టానుసారంగా వాణిజ్య సరుకులను తరలిస్తూ.. అధిక లోడ్‌తో బస్సులను నడుపుతున్నారని చెప్పారు. భద్రతా నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ విధిగా నిబంధనలను పాటించాలని చెప్పారు. ప్రయాణికుల క్షేమమే తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని మంత్రి పేర్కొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా కిరోసిన్ పంపిణీ- కేంద్రం కీలక నిర్ణయం

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం తలెత్తింది. ఈ నేపథ్యంలో దేశంలో గ్యాస్, పెట్రోల్ కొరత వదంతులు విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి. దీంతో కేంద్రం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వంట గ్యాస్ సమస్య తగ్గించేందుకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సుపీరియర్ కిరోసిన్ పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సుపీయర్ కిరోసిన్ పంపిణీ చేయాలని భావిస్తోంది. సర్వీస్ స్టేషన్లలో 2,500 లీటర్ల వరకు కిరోసిన్ నిల్వకు కేంద్రం వెసులుబాటు ఇచ్చింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 60 రోజులపాటు లేదా తదుపరి ఉత్తర్వుల వరకు తాజా ఆదేశాలు అమలులో ఉంటాయని కేంద్రం స్పష్టం చేసింది.సుపీరియర్ కిరోసిన్ అంటే ఏమిటో తెలుసాఇక, సుపీరియర్ కిరోసిన్ అయిల్ అనేది ముడిచమురు రిఫైనరీ ప్రక్రియ నుంచి వచ్చే ఉప ఉత్పత్తి. ఇది అత్యంత శుద్ధి చేసిన కిరోసిన్ ఆయిల్. దీన్ని ప్రధానంగా వంటకు, దీపాలు వెలిగించేందుకు ఉపయోగిస్తారు. సాధారణ లో-గ్రేడ్ కిరోసిన్‌తో పోలిస్తే ఇందులోనుంచి వెలువడే వాయువులు చాలా తక్కువ. అంతేకాదు, దీని వెలిగించినప్పుడు వచ్చే పొగ కూడా తక్కువ.చమురు సంక్షోభంపై వస్తున్న వదంతులను నమ్మవద్దు!

మరోవైపు, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల వల్ల అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం తలెత్తింది. యుద్ధం మొదలై నెలరోజులు పూర్తైన పరిస్థితులు ఏమాత్రం సర్దుమనగడం లేదు. ముఖ్యంగా హర్మూజ్? జలసంధిని మూసి వేయడంతో చమురు రవాణా ఆగిపోయింది. దీంతో భారత్‌కు రావాల్సిన ఆయిల్ ట్యాంకర్లు అక్కడే చిక్కుకుపోయాయి. అయితే, ఈ పరిస్థితుల దృష్ట్యా దేశంలో ఇటీవల కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ కొరత ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. దీంతో ప్రజల్లో భయాందోళన నెలకొంది. ఈ విషయంపై ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు సైతం ఈ వదంతులను తీవ్రంగా ఖండించాయి. దేశంలో ఇంధన కొరత లేదని, సరఫరా సజావుగానే జరుగుతోందని స్పష్టం చేశాయి. ప్రజలు అనవసరంగా భయాందోళనలకు గురై ఎక్కువ మొత్తంలో కొనుగోళ్లు చేయవద్దని కేంద్రం సూచించింది.వంట గ్యాస్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న కేంద్రఅదేవిధంగా, దేశంలో ప్రస్తుతానికి వంట గ్యాస్ సమస్యలేకున్నా, భవిష్యత్తులో ఎలాంటి సమస్య తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దేశంలోని శుద్ధి కర్మాగారాలు తగినంత ముడి చమురు నిల్వలతో అధిక సామర్థ్యంతో పని చేస్తున్నాయని తెలిపింది.




చమురు నిల్వలపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఈ మేరకు పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఎల్?పీజీ నుంచి పీఎన్?జీకి మారుతున్నవారికి అనుమతులు సులభతరం చేసింది. దీని ద్వారా నగర గ్యాస్? పంపిణీ నెట్?వర్క్?ల విస్తరణను వేగవంతం చేస్తున్నట్లు తెలిపింది. అయితే, రోజువారి రీఫిల్ సిలిండర్ డెలివరీలు దాదాపు 55 లక్షలు దాటాయని, వాటిని దారి మళ్లించకుండా కట్టడి చేస్తున్నట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.భారత్?కు చేరుకుంటున్న కార్గో నౌకలుఇదిలా ఉండగా, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల మధ్య భారత్‌కు చెందిన రెండు కార్గో నౌకలు ఆదివారం హర్మూజ్ జలసంధిని దాటుకుని సురక్షితంగా బయట పడ్డాయి. ఈ రెండు నౌకలు మరో రెండు రోజుల్లో భారత తీరానికి చేరనున్నాయని అధికారులు తెలిపారు. ఈ నౌకలు దాదాపు 94000 టన్నుల ఎల్పీజీతో వస్తున్నట్లు సమాచారం. అయితే, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన నాటికి హర్మూజ్ జలసంధిలో భారత జెండాలతో మొత్తం 28 నౌకలు ఉన్నాయి. అయితే, ఇప్పటివరకు దాదాపు 8 నౌకలు మాత్రమే భారత్‌కు సురక్షితంగా చేరుకున్నాయి.

# నామినేషన్ వేసిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంటోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ సోమవారంనాడు తన నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన కొలతూర్ నియోజకవర్గంలో రోడ్‌షోలో పాల్గొన్నారు. మూడుసార్లు కొలతూర్ నియోజకవర్గం నుంచి గెలిచిన స్టాలిన్ మరోసారి తన అదృష్టాన్ని ఇక్కడి నుంచి పరీక్షించుకుంటున్నారు. ఈసారి మరింత భారీ విజయండీఎంకే, సెక్యూలర్ ప్రోగ్రసివ్ అలయెన్స్ అభ్యర్థిగా తనకు కొలతూరు నియోజకవర్గం ప్రజలు మరోసారి భారీ విజయాన్ని అందించనున్నారని నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్టాలిన్ చెప్పారు. ఈ విషయంలో తాను చాలా గట్టి నమ్మకంతో ఉన్నానని అన్నారు. ఎప్పటిలాగానే ఈసారి కూడా తమ ప్రచారం చాలా బలంగా ఉంటుందని తెలిపారు.డీఎంకే ఈ ఎన్నికల్లో 234 నియోజకవర్గాలకు గాను 164 చోట్ల పోటీ చేస్తోంది. భాగస్వామ్య పక్షాలు 70 స్థానాల్లో పోటీలో ఉన్నాయి. వీటిలో కాంగ్రెస్ 28 స్థానాల్లో, సీపీఐ 5, సీపీఎం (మార్క్సిస్ట్) 5, వీసీకే 8, ఎండీఎంకే 4 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. డీఎండీకే సహా ఇతర చిన్న పార్టీలు 10 సీట్లలో పోటీలో ఉన్నాయి. 'సూపర్ మేనిఫెస్టో' పేరుతో డీఎంకే మేనిఫెస్టోను ఎంకే స్టాలిన్ ఆదివారంనాడు విడుదల చేశారు.

# ఓబీసీల పొట్ట కొట్టే ప్రయత్నం... కాంగ్రెస్‌పై బీజేపీ ఎంపీ ఫైర్



**న్యూఢిల్లీ, మార్చి 30:** రాజ్యసభలో ఓబీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావనకు తీసుకువస్తే కాంగ్రెస్ సహా విపక్షాలు అడ్డుకున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్, అన్ని విపక్షాలు ఏకమై తన గొంతు నొక్కే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఓబీసీల్లో ముస్లింలను మూకుమ్మడిగా చేరుస్తున్నారని.. ఓబీసీలు వెనకపడటానికి కారణమవుతున్నారని ఆరోపించారు. ఓబీసీల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ అన్నారు. ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గేతో సహా అందరూ అడ్డుకున్నారని తెలిపారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సమాజాన్ని కులంగా గుర్తించి ఓబీసీ జాబితాలో చేర్చిందని... 4 శాతం రిజర్వేషన్ ఇచ్చినట్లు ఎంపీ చెప్పారు. బెంగాల్, తమిళనా డు, కేరళ, తెలంగాణలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. హేట్ స్పీచ్ బిల్లుపై చిత్తశుద్ధి ఉంటే, మొదట తెలంగాణ ప్రభుత్వం.. అక్బరుద్దీన్ ఓవైసీపై చర్యలు తీసుకోవాలని ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# బీజేపీ, ఎల్‌డీఎఫ్ కుమ్మక్కు వల్లే శబరిమలపై మోదీ మౌనం

**కేరళ:** ఎక్కడికి వెళ్లినా ఆలయాలు, మతం గురించే మాట్లాడే ప్రధాని మోదీ, పాలక్కడ్ ఎన్నికల ప్రస ంగంలో శబరిమల అంశంపై మౌనం వహి ంచడం సరికాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, వామపక్ష ఎల్‌డీఎఫ్ కూటమి కలిసి పనిచేస్తున్న ందు వల్లే ఇలా జరిగిందని ఆయన ఆరోపించా రు. మతం కంటే రాజకీయాలకు ప్రాధాన్యతను ఇచ్చినందు వల్లే, శబరిమల అంశాన్ని ప్రసంగంలో మోదీ ప్రస్తావించలేదన్నారు. శబరిమలలో ఏం జరిగిందో మర్చిపోయినట్లుగా మోదీ వ్యవహరిం చారని రాహుల్ విమర్శిం చారు. అధికార వామపక్ష కూటమి నేతలు అయ్యప్ప ఆలయం బంగారాన్ని స్వాహా చేసి దాని స్థానంలో ఇత్తడిని పెట్టారనే విషయాన్ని ప్రధాని మర్చిపోయారని ఆయన వ్యాఖ్యానిం చారు. అయ్యప్ప ఆలయానికి నెలవైన పాలక్కడ్ జిల్లాకు వచ్చినప్పుడు శబరిమల గురించి మాట్లాడకపోవడం సరికాదన్నారు. యూడీఎఫ్ కూటమి అధికారంలోకి వస్తే అయ్యప్ప ఆలయ ంలో జరిగిన అక్రమాలతో సంబంధమున్న వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం కేరళలోని పథనంతిట్ట జిల్లా అడూర్‌లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార ర్యాలీలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఎల్‌డీఎఫ్ కూటమిలో బీజేపీ



రహస్య హస్తం"ఈసారి కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ - సీపీఎంలతో కూడిన ద్వయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటోంది. ఈదఫా బీజేపీ పూర్తి మద్దతును కలిగిన వామపక్ష ఎల్‌డీఎఫ్ కూటమితో మేం పోరాడుతున్నాం. ఒక వైపు కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఉంది. మరోవైపు సీపీఎం - బీజేపీల ద్వయం ఉంది. ఎల్‌డీఎఫ్ కూటమిలో బీజేపీ రహస్య హస్తం దాగి ఉంది. సాధారణంగా రహస్య హస్తం లాంటి కాన్సెప్ట్‌లను మార్కెట్లతో ముడిపడిన ఆర్థికవేత్తలు వినియోగిస్తుంటారు. కేరళలో కాంగ్రెస్ అధికారంలోకి రాకూడదని బీజేపీ కోరుకుంటోంది. ఎందుకంటే జాతీయ స్థాయిలో బీజేపీకి సవాల్ విసురుతున్న ఏకైక రాజకీయ శక్తి కాంగ్రెస్ మాత్రమే. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లతో మేం సైద్ధాంతికంగా పోరాడుతున్నాం. ఎల్‌డీఎఫ్ లాంటి కూటమి కేరళలో అధికారంలో ఉన్నా, తమ నియంత్రణలోనే పని చేస్తుందని బీజేపీ భావిస్తోంది. బీజేపీ నియంత్రణలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ఉన్నందు వల్లే సీఎం పినరయి విజయన్‌పై ఒక్క కేసూ నమోదు కాలేదు. బీజేపీపై సీఎం పినరయి విజయన్ పల్లెత్తు మాట కూడా అనలేదు. బీజేపీ- ఎల్‌డీఎఫ్ కుమ్మక్కుకు ఇవే నిదర్శనాలు" అని రాహుల్ గాంధీ తెలిపారు.కేరళ సీఎంను ఎందుకు టార్గెట్ చేయడం లేదు?"కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ దేశంలోని విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా ఎవరు పోరాడినా దర్యాప్తు సంస్థల ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తోంది. అందుకే నాపైనా 36 కేసులను నమోదు చేశారు. నన్ను కంటిన్యూగా 55 గంటల పాటు ప్రశ్నించారు. కానీ కేరళలోని వామపక్ష ఎల్‌డీఎఫ్ కూటమి అధినాయకత్వంపై అలాంటి దర్యాప్తుల ఒత్తిడేం లేదు. కేరళ సీఎంను కానీ, అధికార ఎల్‌డీఎఫ్ కూటమి నేతలను కానీ కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకో టార్గెట్ చేయడం లేదు" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.దేశాన్ని అదానీ, అంబానీల చేతుల్లో పెడుతున్నారు!"నేను ఈ ప్రసంగాన్ని మొదలుపెట్టేటప్పుడే మైక్ వైపు చూశాను. ఇదిగో దానిపై మేడ్ ఇన్ చైనా అని రాసి ఉంది. ఇండియాలో తయారైంది, కేరళలో తయారైంది అని దీనిపై ఎందుకు రాసిలేదు? మేడ్ ఇన్ ఇండియా వస్తువుల తయారీ అనేది లేకుండా మనం కేరళ యువత కోసం ఉద్యోగ అవకాశాలను ఎలా క్రియేట్ చేయగలం? కేరళ భవిష్యత్తును కేవలం 1 లేదా 2 కంపెనీలే కంట్రోల్ చేస్తే, మేడిన్ ఇండియా లక్ష్యాన్ని మనం ఎలా సాకారం చేసుకోగలం? మీ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రే ఈ దేశాన్ని అదానీ, అంబానీల చేతుల్లో పెడుతున్నారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వమే కమ్యూనిస్టు భావజాలాన్ని అణచివేస్తోంది. దీంతో అది కార్పొరేట్ ఫండెడ్ ప్రభుత్వంగా మారిపోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ రాజీకి వచ్చినట్లుగా, నరేంద్రమోదీతో సీఎం పినరయి విజయన్ రాజీకి వచ్చారు. అవినీతి అభియోగాల ద్వారా విజయన్‌ను మోదీ కంట్రోల్ చేస్తున్నారు" అని రాహుల్ గాంధీ ప్రశ్నలు సంధించారు.

# పెరంబూర్‌లో నామినేషన్ వేసిన విజయ్

**చెన్నై:** తమిళగ వెట్రి కళగం ( అధినేత విజయ్ పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీకి సోమవారంనాడు నామినేషన్ వేశారు. తూర్పు తిరుచ్చి నుంచి కూడా ఆయన పోటీలో ఉన్నారు. పెరంబూర్‌లో నామినేషన్ వేసేందుకు వచ్చిన విజయ్‌ను చూసేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున అక్కడకు వచ్చారు. నామినేషన్ అనంతరం పెరంబూర్‌లో ఓపెన్ టాప్ వాహనంలో ప్రచారం సాగించారు. ప్రజల రుణం తీర్చుకుంటాడీఎంకే ఒక దుష్టశక్తి అని మరోసారి విజయ్ విమర్శించారు. డీఎంకే హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మాదకద్రవ్యాల బెడద ఉందని ఉన్నారు. ఈ దుస్థితికి దుష్టశక్తి డీఎంకే, స్టాలిన్ కారణమని విమర్శించారు. తమిళనాడును తాము కాపాడతామని, సాఫీగా తన జీవితం సాగుతున్నప్పటికీ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజాసేవతో వారి రుణం తీర్చుకుంటున్నానని చెప్పారు.విజిల్‌తో తరిమికొట్టండి..ప్రజలకు తాను అబద్ధాలు




చెప్పనని, వంచనకు పాల్పడనని విజయ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల వాడకాలతో హింసాత్మక దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇది దేశమా? అడవా? ప్రభుత్వం ఉన్నట్టా? లేనట్టా? అని వరుస ప్రశ్నలు గుప్పించారు. డీఎంకే దుష్టశక్తి పాలనలో భద్రతా ఉందా? మీ పిల్లలు క్షేమంగా ఉండగల రా? మీరు ప్రశాంతంగా బతకగలరా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని లిక్కర్ కార్పొరేషన్ టీఏఎస్ఎంఏసీలో రూ. 1,000 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపి ంచారు. డీఎంకే ప్రభుత్వంలో భద్రత కానీ, ఉపాధి కానీ లేదని, టీవీకే 'విజిల్' గట్టిగా ఊది డీఎంకేను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. టీవీకే ఈ ఎన్నికల్లో 234 నియోజవర్గాలో ఒంటరిగా పోటీ చేస్తోంది. తమిళనాడులో డీఎంకే-టీవీకే మధ్యే ప్రధాన పోటీ అంటూ ప్రచారం సాగిస్తున్నారు. ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగ నుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# హైకోర్టు న్యాయమూర్తిని ఆరు లక్షలకు మోసగించిన వ్యక్తి.


**ముంబై:** ఒక హైకోర్టు న్యాయమూర్తి, సైబర్ నేరగాడి ట్రాప్‌లో పడ్డారు. ఆ జడ్జికి ఒక లింక్ పంపిన అతడు రూ.6 లక్షల మేర ఆయనను మోసగించాడు. న్యాయమూర్తి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. చివరకు నిందితుడ్ని గుర్తించి అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 28న బాంబే హైకోర్టు న్యాయమూర్తి తన క్రెడిట్ కార్డ్ పాయింట్లను రీడీమ్ చేసుకునేందుకు ప్రయత్నించారు. ఆ బ్యాంకు కస్టమర్ కేర్ నంబర్‌ను సంప్రదించడానికి ప్రయత్నించగా బిజీ వల్ల లైన్ కలవలేదు.కాగా, ఆ న్యాయమూర్తి బ్యాంక్ కస్టమర్ కేర్ నంబర్ కోసం ఇంటర్నెట్‌లో వెతికారు. ఒక నకిలీ నంబర్‌కు ఆయన కాల్ చేశారు. జడ్జితో మాట్లాడిన సైబర్ మోసగాడు కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్‌గా నమ్మించాడు. ఆయనకు ఒక లింక్‌ను పంపి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించాడు.మరోవైపు ఆ న్యాయమూర్తి తన ఐఫోన్‌లో ఆ యాప్




డౌన్‌లోడ్ చేసేందుకు ప్రయత్నించారు. సాధ్యం కాకపోవడంతో ఆండ్రాయిడ్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆ నకిలీ టెలీకాలర్ సూచించాడు. ఈ నేపథ్యంలో న్యాయమూర్తి తన సిమ్ కార్డును ఇంటి పనిమనిషి ఆండ్రాయిడ్ ఫోన్‌లో వేసి ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఆ యాప్‌లో తన క్రెడిట్ కార్డు వివరాలను నమోదు చేసిన వెంటనే ఆయన ఖాతా నుంచి రూ. 6.02 లక్షలు విత్ డ్రా అయ్యాయి.

# నీతీవిస్తృతంగా వ్యాపిస్తున్న బిఎ3.2 కోవిడ్ వేరియంట్ .. 23 దేశాల్లో కేసులు నమోదు

**న్యూఢిల్లీ:** కోవిడ్‌కు చెందిన దీూ.3.2 వేరియంట్(బిఎ.3.2 ) ప్రస్తుతం మళ్లీ విజృంభిస్తున్నది. ఆ వైరస్ వేరియంట్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వ్యాపిస్తున్నది. సుమారు 23 దేశాల్లో ఆ వేరియంట్‌కు చెందిన కేసులు నమోదు అయినట్లు అమెరికాకు చెందిన సీడీసీ పేర్కొన్నది. అమెరికాలోనూ భారీగా దీూ.3.2 వేరియంట్ కేసులు నమోదు అవుతున్నట్లు సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ పేర్కొన్నది. దీూ.3.2 వేరియంట్‌ను సికాడా వేరియంట్‌గా పిలుస్తున్నారు. అయితే చాపకింద నీరులా ఆ వైరస్ వేరియంట్ వ్యాపిస్తున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భారీ సంఖ్యలో ఆ వేరియంట్ మ్యుటేషన్లకు గురవుతున్నది.సార్స్ సీవోవీ2కి చెందిన దీూ.3.2 వేరియంట్‌ను 2024లో తొలుత దక్షిణాఫ్రికాలో గుర్తించారు. జన్యుపరంగా దీూ.3.2 వేరియంట్‌ను భిన్నంగా అంచనా వేస్తున్నారు. స్పైక్ ప్రోటీన్‌లో సుమారు 75



మ్యుటేషన్లు ఉన్నట్లు గుర్తించారు. మానవ కణాలను చుట్టుకునే వైరస్‌లోని భాగమే స్పైక్ ప్రోటీన్. జీఏ.1 , ూ్రా.8.1 వేరియంట్లలో స్పైక్ ప్రోటీన్‌లో కేవలం 40 మ్యుటేషన్లు మాత్రమే జరుగుతున్నట్లు సీడీసీ వెల్లడించింది. దీూ.3.2 వేరియంట్ సోకిన వారిలో సాధారణ కోవిడ్ లక్షణాలే ఉండనున్నాయి. గొంతు నొప్పి, దగ్గు, తెమడ, నీరసం, తలనొప్పి, జ్వరం లాంటి లక్షణాలు ఉంటాయి.కొందరిలో ఉదర సంబంధిత సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని సీడీసీ చెప్పింది.


# నీతీశ్‌ను, బిహార్ ప్రజలను బీజేపీ మోసం చేసింది: తేజస్వీ యాదవ్

**న్యూఢిల్లీ, మార్చి 30:**ఎమ్మెల్సీ పదవికి బిహార్ సీఎం నీతీశ్ కుమార్ రాజీనామా చేయడంపై ఆ రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు, ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్ స్పందించారు. భారతీయ జనతా పార్టీ బిహార్ ప్రజలను, నీతీశ్ కుమార్‌ను మోసం చేసిందని ఆరోపించారు. ఈ క్రమంలో నీతీశ్ కుమార్‌ను మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందేతో పోల్చారు. ఈ మేరకు తేజస్వీ ఓ వార్తా సంస్థతో వ్యాఖ్యానించారు."ఎన్నికల తర్వాత నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగరని మేము మొదటి నుంచీ చెబుతూనే ఉన్నాం. మహారాష్ట్రలోలాగే (ఏక్‌నాథ్ శిందే సీఎం పదవీ కాలాన్ని ఉద్దేశించి) కొద్ది కాలం పాటు ముఖ్యమంత్రిగా నీతీశ్‌ను కొనసాగనిచ్చారు. ఇప్పుడు నీతీశ్‌ను సీఎం పదవి నుంచి బీజేపీ తొలగిస్తోంది. నీతీశ్ కుమార్‌ను, బిహార్ ప్రజానీకాన్ని బీజేపీ మోసం చేసింది. కమలం పార్టీ మాటలకు, చేతలకు మధ్య చాలా వ్యత్యాసం ఉంది" అని తేజస్వీ యాదవ్ పేర్కొన్నారు.నిశాంత్ పొలిటికల్ ఎంట్రీని స్వాగతించిన తేజస్వీఇదిలా ఉండగా బిహార్ సీఎం నీతీశ్ కుమారుడు నిశాంత్ కుమార్ జేడీయూలో చేరడాన్ని తేజస్వీ యాదవ్ స్వాగతించారు. అయితే పార్టీని నడిపించే సామర్థ్యం నిశాంత్‌కు ఉందా? అనే విషయంపై సందేహాలను వ్యక్తం చేశారు. "పార్టీని నడిపించే సామర్థ్యం నిశాంత్‌కు ఉందో లేదో ఆయన పనితీరే మనకు తెలియజేస్తుంది. అయితే, ఏ యువకుడైనా రాజకీయాల్లోకి వస్తే మేము వారిని స్వాగతిస్తాం" అని తేజస్వీ వ్యాఖ్యానించారు.ప్రకటించిన శాసనమండలి ఛైర్మన్బిహార్ ఎమ్మెల్సీ పదవికి నీతీశ్ కుమార్ రాజీనామా చేసినట్లు ఆ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ అవధేశ్ నారాయణ్ సింగ్ సోమవారం ధ్రువీకరించారు. బిహార్‌లో అత్యంత ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన జేడీయూ చీఫ్ నీతీశ్ కుమార్ శాసన మండలి సభ్యత్వానికి రాజీనామా చేశారని, అది ఆమోదం



పొందిందని వెల్లడించారు. అంతేకాకుండా ఎమ్మెల్సీ పదవి నుంచి ఆయన నిష్క్రమణ పట్ల రాష్ట్రం విచారాన్ని వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు.మార్చి 16న జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో నీతీశ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 69 ప్రకారం వేరే పదవిలో ఉండి రాజ్యసభకు ఎన్నికైనవారు ఫలితాలు వెలువడిన 14 రోజుల లోపు పాత పదవిని వదులుకోవాలి. ఈ క్రమంలో నీతీశ్ తాజాగా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు.బిహార్‌లో రాజకీయ ఉత్కంఠఎమ్మెల్సీ పదవికి నీతీశ్ రాజీనామా చేయడంతో బిహార్‌లో రాజకీయ ఉత్కంఠ మళ్లీ ప్రారంభమైంది. నీతీశ్ సీఎం పోస్టుకు ఎప్పుడు గుడ్‌బై చెబుతారనే చర్చ అక్కడ మొదలైంది. సాధారణంగా ఎమ్మెల్సీ లేదా ఎమ్మెల్యే కాకపోయినా ఆరు నెలల వరకు ముఖ్యమంత్రిగా కొనసాగొచ్చు. శ్రవణ్ కుమార్ వంటి సీనియర్ మంత్రులు ఇటీవలి కాలంలో ఇటువంటి ప్రకటనలే చేశారు.మరికొద్ది రోజుల్లో సీఎం పదవికి నీతీశ్ గుడ్‌బై!అయితే వచ్చే నెల (ఏప్రిల్) ప్రారంభంలో రాజ్యసభ ఎంపీగా నీతీశ్ ప్రమాణం స్వీకారం చేయనున్నారని, ఆర్నెల్ల పాటు సీఎం పోస్టులో ఆయన కొనసాగే అవకాశం లేదని ఎన్?డీఏ వర్గాలు చెబుతున్నాయి. హిందూ క్యాలెండర్ ప్రకారం ఏప్రిల్ 14తో ఖర్మాస్ (అశుభ కాలం) ముగుస్తుందని, ఆ తర్వాత అధికార మార్పిడి జరగవచ్చని పేర్కొంటున్నాయి..

# ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !



ఎండలు ముదురుతున్నాయి. ఇప్పుడే 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాం. రానున్న రెండు నెలలు దారుణంగా ఉండే పరిస్థితులు కానవస్తున్నాయి. వాతావరణశాఖ కూడా ఇదే హెచ్చరిక చేస్తోంది. పశ్చిమాసియా యుద్ధం వల్ల వాతావరణంలో వేడి పెరిగిందని కూడా ఆందోళన వస్తోంది. అయితే ఇది ఎంతవరకు నిజమన్నది పక్కన పెడితే ఎండలు మాత్రం ముదురుతున్నాయి. ఇప్పటికే వేసవి మొదలు కావడంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తాగునీటి కొరత తీవ్రమైంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే ప్రమాదం వుందని గణాంకాలు చెబుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కూడా దీనికి ప్రధాన కారణం. మనం భూగర్భ జలాలను, నీటి వనరులను కోల్పోవడమే కాదు, ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వాలున్నాయి. దేశంలో ఏటా 3.77 కోట్ల మంది కలుషిత నీటి వల్ల వ్యాధుల బారిన పడుతున్నారు. డయేరియా వంటి వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు. లక్ష్యాలు గొప్ప వుంటే సరిపోదు, వాటి అమలు కూడా అంతే గొప్పగా వుండాలి. కాగితాలపై కనిపించే ప్రణాళికలు ఆచరణలో అమలుకు నోచుకోవాలి. పారదర్శకత లేని వ్యవస్థలో ప్రజాప్రయోజనం కనిపించదని తెలుసుకోవాలి. ఈ క్రమంలో ప్రజలు జాగరూకులై ఉండాల్సిందే. ఏటా ఎండాకలం అనగానే మంచినీటి సమస్య, సాగునీట సమస్యలు వస్తున్నాయి. ఏళ్లు గడుస్తున్నా పక్కా ప్రణాళికలు లేకపోవడం వల్ల ఈ సమస్యలు వస్తున్నారు. దేశవ్యాప్తంగానూ, తెలుగు రాష్ట్రాల్లోనూ సాగు,తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. చివరి భూములకు నీరు అందక అప్పుడే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం అనేక జిల్లాల్లో సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు చేపట్టడం లేదు. జనాభా పెరుగుదల కారణంగా నీటి సరఫరా సమస్యలు వస్తున్నాయి. నీటి వనరులు లేని ప్రాంతాల్లో తీవ్రమైన నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రభావితం చేస్తున్నది. భవిష్యత్తరాలకు సురక్షిత నీటిని అందించాలన్న లక్ష్యం నీరుగారి పోతోంది. నీటిని సంరక్షించుకోకపోతే, భవిష్యత్ అంధకారమౌతుందని, జీవకోటి మనుగడ ప్రశ్నార్థకమవు తుందని గుర్తించడం లేదు. భూమిలో బోర్లు వేసి నీటిని తోడుతున్నా, నీటిని రీఛార్జ్ చేయలేక పోతున్నాం. మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం. అని గుర్తించి అందుకు అనుగుణంగా గట్టి చర్యలు తీసుకోవడం లేదు. నీరు లేకుండా జీవం లేదు. నీటి లభ్యత వున్న నదీ పరివాహక ప్రాంతాలు, తీరప్రాంతాల్లోనే ప్రాచీన నాగరికతలు, ఆధునిక సమాజాలు అభివృద్ధి చెందాయి. భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరగడం లేదు. నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్ల మందికి పైగా ప్రజలకు రక్షిత తాగునీరు అందుబాటులో లేదు. నీటి సమస్య ముందుగా బాధించేది మహిళలనే. ఇప్పటికీ ట్రైబల్ ఏరియాలో నీటికోసం నానా అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజూ 20కోట్ల మంది భారతీయులు సుదూరాలకు నడిచివెళ్లి నీటిని తెచ్చుకుంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వీరిలో అత్యధికులు మహిళలు, బాలికలే. ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందిస్తామని 2019లో ఆర్భాటంగా 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం 2024 నాటికి పూర్తికావాల్సి వుండగా, చాలా రాష్ట్రాల్లో అసలు అమలుకే నోచుకోలేదు. దీంతో ఈ పథకం కాలపరిమితిని 2028 వరకూ పొడిగించడంతో పాటు, కేటాయిం పులను కూడా రూ.8.69 లక్షల కోట్లకు పెంచుతూ ఇటీవల ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మిషన్ భగీరథ ప ఏరుతో భారీ కుంభ కోణం చేసిన గత బిఆర్ఎస్ పాలకులు దానిని కప్పిపుచ్చుకునేందుకు నానా గడ్డీ కరుస్తున్నారు. చెరువుల పునరుద్దరణ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు దండుకున్నారు. మనకు జీవనదులు, సహజ నీటి చెరువులు పుష్కలంగా ఉన్నా వాటి నీటిని పూర్తిస్థాయిలో వాడుకునేలా ప్రయత్నాలు జరగడం లేదు. జరిగే ప్రయత్నాల వెనక భారీ కుంభకోణాలు దాగి వుంటున్నాయి. జల్ జీవన్ మిషన్ సహా ప్రభుత్వ నీటి పథకాలన్నిటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తే, బొట్టు బొట్టు భద్రం చేస్తే.. ప్రజలు నీటి గండం నుంచి గట్టెక్కుతారు. నదీ జలాలలను సక్రమంగా పొలాలు, ఇళ్లకు మళ్లించేలా ప్రణాకలు చేపట్టలి. రాష్ట్రాల మధ్య జలజగడాలను ఆపి, నీటి సద్వినియోగం చేసుకోవాలి. ఏటా లక్షల క్యూసెక్కులు సముద్రం లో కలిసి పోకుండా ప్రణాళికులు చేపట్టాలి. అప్పుడే సాగు, తాగునీటి సమస్యలకు చెక్ పడుఉతంది.

# ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం

**• అమెరికా అధ్యక్షుడు**

**ట్రంప్ సంచలన ప్రకటన**



**వాషింగ్టన్,మార్చి30:** ఇరాన్‌కు అత్యంత కీలకమైన, ఆర్థిక జీవనాడి అయిన ఖర్గ్ ద్వీపాన్ని అమెరికా స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఒక్కసారి తీవ్ర దాడులు మొదలుపెడితే, ఖర్గ్ ద్వీపాన్ని చాలా తేలికగా స్వాధీనం చేసుకుంటామని అన్నారు. 'ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడం అమెరికాకు పెద్ద విషయం కాదు. మా ఎదుట చాలా ఆప్షన్లు ఉన్నాయి. ఆ ద్వీపాన్ని మేం స్వాధీనం చేసుకోవచ్చు.. చేసుకోకపోవచ్చు. కొన్నాళ్లు మా ఆధీనంలో ఉంచుకోవచ్చు. ఇరాన్ వద్ద ఆత్మరక్షణ కోసం ఇంకేమీ మిగలలేదని అనుకోవడం లేదు. కానీ, ఒక్కసారి మేం దాడి మొదలుపెడితే.. ఖర్గ్ ద్వీపాన్ని చాలా సులభంగా స్వాధీనం చేసుకుంటాం. ఇరాన్‌పై భూతల దాడులు చిట్టచివరి ఆప్షన్ మాత్రమే' అని ట్రంప్ పేర్కొన్నారు అంతేకాదు.. ఇరాన్ హర్మ్యూజ్‌లో టోలు వసూలుచేస్తున్నట్లు వచ్చిన వార్తల పైనా ట్రంప్ స్పందించారు. అదే నిజమైతే అమెరికా దానిని రెండు నిమిషాల్లో మూసేయిస్తాయని భరోసా ఇచ్చారు. సౌదీ, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్ దేశాలు ఇరాన్‌పై తిరగబడుతున్నాయన్నారు. ఇక అమెరికా యుద్ధనౌక యూఎస్ఎస్ ట్రిపోలి దాదాపు 3,500 మంది మెరైన్లతో పశ్చిమాసియాకు చేరుకొంది. ఇది ఈనెల 27న తమ సెంట్రల్ కమాండ్ పరిధిలోకి వచ్చినట్లు అధికారులు ధ్రువీకరించారు. యూఎస్ఎస్ ట్రిపోలిపై ఎఫ్-31లు సహా పలు యుద్ధ విమానాలను మోహరించవచ్చు. యూఎస్ఎస్ బాక్సర్‌తోపాటు శాన్‌డిగో నుంచి వచ్చిన ఇతర నౌకాదళ యూనిట్లు, అదనపు బలగాలూ పశ్చిమాసియాకు చేరుకున్నాయి.

# నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగసంస్థలను సమీక్షించాలి



## సింగరేణికి సమంబందించి పలు సూచనలు చేసిన కాగ్

**హైదరాబాద్,మార్చి30:** తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలపాలు, లాభ నష్టాలపై కాగ్ నివేదిక విడుదల అయింది. 2023 మార్చి వరకు పబ్లిక్ సెక్టార్ పనితీరుపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటింగ్ జనరల్ కాగ్ కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వరంగ సంస్థలకు కాగ్ పలు సిఫారసులు చేసింది. నష్టాల్లో ఉన్న కంపెనీల పనితీరుని సమీక్షించాలని సూచించింది. నష్టాల్లో ఉన్న కంపెనీలను ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదా పూర్తిగా మూసివేయడం చేయాలని పేర్కొంది. అలాగే సింగరేణి కంపెనీకి కూడా పలు సూచనలు చేసింది. ఓబీఆర్ కాంట్రాక్టుల్లో భద్రతా నిబంధనలు మార్చాలని, బొగ్గు రవాణా ఛార్జీలను సమీక్షించాలని సూచించింది. తవ్విన గనులను తిరిగి నింపడానికి నది ఇసుకకు బదులు ప్రాసెస్ చేసిన బూడిద లేదా గనుల ఉపరితల పదార్థాలను వాడాలని తెలిపింది.రాష్ట్రంలో మొత్తం 83 ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నట్టు, వాటిలో 16 సంస్థలు మూతపడినట్టు లేదా లిక్విడేషన్‌లో ఉన్నట్టు నివేదిక వెల్లడించింది. మిగిలిన 67 సంస్థల్లో 49 ఖాతాలు సమర్పించడంలో ఆలస్యం చేశాయని పేర్కొంది.

దీంతో కేవలం 18 సంస్థల పనితీరే విశ్లేషణకు తీసుకున్నట్టు కాగ్ వెల్లడించింది. విశ్లేషణకు తీసుకున్న 18 సంస్థల్లో 11 నష్టాల్లో ఉన్నాయని, కేవలం 6 సంస్థలు మాత్రమే లాభాల్లో ఉన్నాయని కాగ్ తెలిపింది. తొమ్మిది సంస్థల నెట్ విలువ పూర్తిగా నష్టాలతో కరిగిపోయినట్టు వెల్లడించింది. 71 సంస్థలు సమయానికి ఖాతాలు సమర్పించకపో వడంపై ఆందోళన వ్యక్తం చేసింది. 15 సంస్థల్లో 9 స్వతంత్ర డైరెక్టర్ల నియామకం చేయలేదని, ఎక్కడా ఇండిపెండెంట్ డైరెక్టర్ల సమావేశాలు నిర్వహించలేదని పేర్కొంది. 5 సంస్థల్లో ఆడిట్ కమిటీ లేదని, 9 సంస్థల్లో ఎన్ఆర్‌సీ కమిటీ ఏర్పాటు కాలేదని తెలిపింది.

# బీహార్ శాసనమండలికి నితీశ్ కుమార్ రాజీనామా



**• బిజెపి అధ్యక్షుడు నితిన్**

**నబీ కూడా రాజీనామా**

**పాట్నా,మార్చి30:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శాసనమండలికి సోమవారం రాజీనామా చేశారు. మార్చి 16వ తేదీన ఆయన రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక అనంతరం రాజ్యంగ నిబంధనలకు అనుగుణంగా నితీష్ కుమార్ శాసనమండలికి రాజీనామా చేశారు. రాజ్యసభకు ఎన్నికైన 14 రోజుల్లో నితీష్ శాసనసభ సభ్యత్వాన్ని వదులుకున్నారు. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కూడా బీహార్ శాసనమండలికి రాజీనామా చేశారు. ఆయన కూడా మార్చి 16న రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన కూడా శాసనమండలికి రాజీనామా చేశారు. కాగా, 2005లో ఎన్‌డిఎ కూటమి తరపున నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఇక బిజెపికి మద్దతుగా, ఆ తర్వాత ఆ పార్టీని వ్యతిరేకిస్తూ మహాగట్బంధన్ వైపు మద్దుతుగా నిలిచి తన సిఎం పదవిని కాపాడుకున్నారు. 2013, 2017, 2022, 2024లో పార్టీలు మారుతూ సిఎంగా కొనసాగారు. 2025లో అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రికార్డు స్థాయిలో విజయం సాధించి పదవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు.




# బంగారం ధరల్లో ఒడిదుడుకులు

## స్వల్పంగా తగ్గిన పసిడి రేట్లు

**హైదరాబాద్,మార్చి30:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బంగారం ధరలు రోజు రోజుకూ తగ్గుతున్నాయి. డాలర్ రేటు పెరగటం బంగారం ధరలు పతనమవ్వడానికి మరో కారణంగా మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. గతేడాది పెట్టుబడిదారులకు అద్భుతమైన రిటర్న్స్ ఇచ్చిన బంగారం.. ఇప్పుడు కంటతడి పెట్టిస్తోంది. యుద్ధం మొదలవ్వడానికి ముందు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1.90 లక్షల రూపాయల వరకు వెళ్లింది. యుద్ధం మొదలవ్వగానే బంగారం ధరలు ఢమాల్ అని పడిపోయాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ బంగారం ధర 1,48,090 దగ్గర.. 22 క్యారెట్ బంగారం ధర 1,35,750 దగ్గర.. 18 క్యారెట్ బంగారం ధర 1,11,070 దగ్గర ట్రేడ్ అయింది. సోమవారం 24 క్యారెట్‌పై 810 రూపాయలు.. 22 క్యారెట్‌పై 750 రూపాయలు.. 18 క్యారెట్‌పై 610 రూపాయలు తగ్గింది. సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో.. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ బంగారం ధర 1,47,280 దగ్గర.. 22 క్యారెట్ బంగారం ధర 1,35,000 దగ్గర.. 18 క్యారెట్ బంగారం ధర 1,10,460 దగ్గర ట్రేడ్ అవుతోంది.



# అక్రమ బెట్టింగ్, జూదంపై కేంద్రం ఉక్కుపాదం- 300కి పైగా వెబ్‌సైట్లు, యాప్‌లు బ్లాక్




అక్రమ జూదం, బెట్టింగ్‌కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టిన ప్రభుత్వం శుక్రవారం 300కి పైగా వెబ్‌సైట్లు, యాప్‌లను నిలిపివేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, స్లాట్లు, రౌలెట్, లైవ్ డీలర్ టేబుల్స్ వంటి క్యాసినో గేమ్స్, పీర్-టు-పీర్ బెట్టింగ్ ఎక్స్ఛేంజ్ వేదికలు, సట్టా-మట్కా నెట్‌వర్క్‌లు, రియల్-మనీ కార్డ్ గేమ్స్‌తో అనుసంధానించి ఉన్నాయి.

ప్రభుత్వం ఇప్పటి వరకు మొత్తం 8,400 చట్టవిరుద్ధమైన వెబ్‌సైట్‌లు, యాప్‌లను నిరోధించింది. వీటిలో అత్యధికంగా సుమారు 4,900 వెబ్?సైట్?లు, యాప్?లను ఆన్‌లైన్ గేమింగ్ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నిషేధించారు. ఈ చట్టాన్ని గతేడాది పార్లమెంట్ ఆమోదించగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో ఇది చట్టంగా మారింది. ఈ చట్టానికి 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025' అని పేరు పెట్టారు. ఆన్‌లైన్ రియల్-మనీ గేమ్‌లపై పూర్తి నిషేధాన్ని విధిస్తూనే, ఇ-స్పోర్ట్స్ అండ్ సోషల్ గేమ్‌లలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే ఈ కొత్త చట్టం ముఖ్య ఉద్దేశం. అదృష్టం, నైపుణ్యం లేదా రెండింటి కలయికతో కూడిన ఆన్‌లైన్ మనీ గేమ్?లకు అనుమతి లేదని ఈ చట్టం స్పష్టంగా పేర్కొంటుంది. అటువంటి ఆటలకు ప్రకటనలు చేయడం, ప్రోత్సహించడం లేదా మరే రూపంలోనైనా సౌకర్యాలను కల్పించడంపై కూడా నిషేధం విధించారు. బ్యాంకులు, చెల్లింపు వ్యవస్థలు ఈ కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలను ప్రాసెస్ చేయకుండా నిరోధించారు. ఐటి యాక్ట్, 2000 ప్రకారం, చట్టవిరుద్ధమైన ప్లాట్‌ఫారమ్‌లను నిరోధించే అధికారం అధికారులకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లంఘనలకు పాల్పడినవారిపై కఠినమైన జరిమానాలు కూడా నిర్దేశించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:మొదటిసారి పట్టుబడినప్పుడు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రూపాయల జరిమానా లేదా ఈ, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రూపాయల జరిమానా లేదా ఈలను నిరోధించే అధికారం అధికారులకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లంఘనలకు పాల్పడినవారిపై కఠినమైన జరిమానాలు కూడా నిర్దేశించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:మొదటిసారి పట్టుబడినప్పుడు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రెండూ విధించవచ్చు. రెండోసారి నేరం చేసినట్లయితే, కనీసం మూడేళ్ల జైలు శిక్ష (దీనిని ఐదేళ్ల వరకు పొడిగించవచ్చు), కనీసం ఒక కోటి రూపాయల జరిమానా (దీనిని రెండు కోట్ల రూపాయల వరకు పెంచవచ్చు) శిక్షగా విధించవచ్చు.

ఇటువంటి ఆటలను ప్రచారం చేస్తే, గరిష్ఠంగా రెండేళ్ల జైలు శిక్ష లేదా 50 లక్షల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.

మరోసారి నేరం రుజువైతే లేదా నేరస్తుడిగా తేలితే శిక్ష, జరిమానా రెండింటినీ మరింత పెంచవచ్చు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ఉక్కుపాదం మోపింది. చట్టవిరుద్ధంగా కార్యకలాపాలు సాగిస్తున్న సుమారు 300 ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వెబ్‌సైట్లు, మొబైల్ అప్లికేషన్లను నిషేధిస్తూ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. దేశంలో యువత భవిష్యత్తును, ప్రజల ఆర్థిక భద్రతను దెబ్బతీస్తున్న ఇటువంటి ప్లాట్‌ఫారమ్‌లపై కఠిన చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రభుత్వం తాజా క్రాక్‌డౌన్ చేపట్టింది. రిపబ్లిక్ వరల్డ్ కథనం ప్రకారం.. నిషేధానికి గురైన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ సైట్లు, స్లాట్లు, రౌలెట్, లైవ్ డీలర్ టేబుల్స్‌ను అందించే క్యాసినో యాప్‌లు, పీర్-టు-పీర్ బెట్టింగ్ ఎక్స్ఛేంజీలు, సట్టా, మట్కా నెట్‌వర్క్‌లతో పాటు డబ్బుతో ఆడే పేకాట, ఇతర కాసినో గేమ్స్ ఉన్నాయి

# చార్మినార్ వద్ద రోహింగ్యాలు తమ జెండా ఎగరవేశారా..?






రోహింగ్యాల గురించి సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. రోహింగ్యాలను హైదరాబాద్ చార్మినార్‌ను ముడిపెట్టి ఈ వీడియో వైరల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైరల్ వీడియోలోని నిజమెంత అనే సంగతిని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా పరిశీలించాం. ఫ్యాక్ట్ చెకింగ్‌లో వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా తేలింది. రోహింగ్యాల గురించి సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. రోహింగ్యాలను హైదరాబాద్ చార్మినార్‌ను ముడిపెట్టి ఈ వీడియో వైరల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైరల్ వీడియోలోని నిజమెంత అనే సంగతిని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా పరిశీలించాం. ఫ్యాక్ట్ చెకింగ్‌లో వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా తేలింది. రోహింగ్యాల అంశం మన దేశంలో ఎప్పుడూ వార్తల్లో నానుతూనే ఉంటుంది. ఇప్పుడు కూడా మరోసారి తెరపైకి వచ్చింది. రోహింగ్యా ముస్లింలు మయన్మార్‌లో శతాబ్దాలుగా నివసిస్తున్నారు. అయితే మయన్మార్‌లో వారికి సరైన గుర్తింపు లేదు. శతాబ్దాలుగా వివక్షను ఎదుర్కొంటూనే వస్తున్నారు. 1982 నుంచి వారికి మయన్మార్ పౌరసత్వం లభించలేదు. దీంతో మయన్మార్‌లో వారికి ప్రాథమిక హక్కులు, రక్షణ లభించలేదు. ఈ నేపథ్యంలో మయన్మార్ వీడి ఇతర దేశాలలో తలదాచుకోడానికి రోహింగ్యాలు ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. మయన్మార్‌లోని రఖైన్‌లో భారీ హింస తర్వాత.. 2027 ఆగస్టు నుంచి రోహింగ్యాల వలస ప్రారంభమైంది. మయన్మార్‌ను వీడి లక్షలాది మంది రోహింగ్యాలు బంగ్లాదేశ్, భారత్ సహా పొరుగు దేశాలలో ఆశ్రయం పొందుతున్నారు. మనదేశంలో సుమారుగా 40,000 మంది రోహింగ్యాలు జమ్మూ, హైదరాబాద్ , ఢిల్లీలలో ఉన్నట్లు లెక్కలు చెప్తున్నాయి. అయితే వారికి ఇక్కడ ఎలాంటి పత్రాలు కూడా లేవు.


క్లెయిమ్ ఏంటీ?అయితే హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద రోహింగ్యాలు బంగ్లాదేశ్ జెండాను ప్రదర్శించారంటూ నెట్టింట వీడియో వైరల్ అవుతోంది. "హైదరాబాద్ లో రోహింగ్యాలు! ఇది మ్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. ఫలక్‌నుమాలోని దర్గా క్వాద్రీ చమన్ నుంచి అలియాబాద్ – శాలిబండ – మొఘల్‌పురా మీదుగా చార్మినార్ సమీపంలోని మక్కా మసీదు వరకు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ సాగింది. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు చిన్న చిన్న ఊరేగింపుల ద్వారా ప్రధాన ఊరేగింపులోకి చేరారు. మరోవైపు ఫ్యాక్ట్ చెకింగ్‌లో భాగంగా పాలస్తీనా జెండా కోసం గూగుల్ సెర్చ్ చేసినప్పుడు., వైరల్ వీడియోలో ఉన్న జెండా.. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో వాడిన జెండా ఒకటేనని తెలిసింది. అలాగే వైరల్ వీడియోలోని జెండాను బంగ్లాదేశ్ జెండాతో పోల్చితే, పూర్తిగా భిన్నంగా ఉంది. కావున వైరల్ వీడియె జెండా...! ఎవరేం పీకలేరు!" అంటూ ఓ వ్యక్తి జెండా ఎగరేస్తున్న వీడియో వైరల్ అవుతోంది. దీనికి తోడు మరికొన్ని పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ క్యాప్షన్స్ ద్వారా వైరల్ వీడియోలో ఉన్నది రోహింగ్యా ముస్లింలు అనే వాదనను నెట్టింట ప్రచారం చేస్తున్నారు. అసలు నిజమేంటి?అయితే వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా ఫ్యాక్ట్ చెకింగ్‌లో తేలింది. వైరల్ వీడియోలోని వ్యక్తి రోహింగ్యా జెండా లేదా బంగ్లాదేశ్ జెండాను ప్రదర్శించలేదు. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో పాలస్తీనా జెండాను ప్రదర్శించాడు.

ఎలా తెలిసిందంటే?వైరల్ వీడియో కీ ఫ్రేములను గూగుల్ రివర్స్ ఇమేజ్ సెర్చ్ చేసినప్పుడు .. ఆ వీడియోను షేర్ చేసిన కొన్ని సోషల్ మీడియా పోస్ట్‌లు కనిపించాయి. ఏష్ట్రవ శ్రీశీర్ ఎవఘ్నుఎవ శీట 90o' అనే ౹ాతీశీఎవంంఱశీఅ, టైటిల్‌తో వీడియో పబ్లిష్ చేశారు. అలాగే 2025, ఫిబ్రవరి 15న ఫేస్‌బుక్ పోస్ట్‌లో అదే వీడియోను షేర్ చేశారు. " మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో, పాలస్తీనియన్ జెండాలు కనిపించాయి. భారతదేశ జెండాలు కనిపించలేదు. ఈ అసమానత కొన్ని విలువల గురించిన ప్రశ్నలను లేవనెత్తుతోంది అంటూ క్యాప్షన్ రాసుకొచ్చారు. హాన్స్ ఇండియాలో ప్రచురించిన కథనం ప్రకారం, మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు 2024 సెప్టెంబర్‌లో నిర్వహించారు. మర్కజీ మిలాద్ జూలూస్ కమిటీ ఓల్డ్ సిటీలో ఈ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. నుమాలోని దర్గా క్వాద్రీ చమన్ నుంచి అలియాబాద్ – శాలిబండ – మొఘల్‌పురా మీదుగా చార్మినార్ సమీపంలోని మక్కా మసీదు వరకు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ సాగింది. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు చిన్న చిన్న ఊరేగింపుల ద్వారా ప్రధాన ఊరేగింపులోకి చేరారు. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు.

మరోవైపు ఫ్యాక్ట్ చెకింగ్‌లో భాగంగా పాలస్తీనా జెండా కోసం గూగుల్ సెర్చ్ చేసినప్పుడు., వైరల్ వీడియోలో ఉన్న జెండా.. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో వాడిన జెండా ఒకటేనని తెలిసింది. అలాగే వైరల్ వీడియోలోని జెండాను బంగ్లాదేశ్ జెండాతో పోల్చితే, పూర్తిగా భిన్నంగా ఉంది. కావున వైరల్ వీడియోలో రోహింగ్యాలు బంగ్లాదేశ్ జెండాను ఎగురవేశారనే వాదన తప్పుదోవ పట్టించేది. ఆ వ్యక్తి ఊపిన జెండా పాలస్తీనా జెండా అని రోహింగ్యాలకు చెందినది కాదని తేలింది.

దీని ప్రకారం హైదరాబాద్‌లోని చార్మినార్ దగ్గర రోహింగ్యా వర్గానికి చెందిన వ్యక్తులు బంగ్లాదేశ్ జెండాను ఊపారన్న వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేది. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో పాల్గొన్న వ్యక్తి పాలస్తీనా జెండాను ప్రదర్శిస్తే.. దానిని రోహింగ్యాల జెండా అంటూ తప్పుదోవ పట్టిస్తున్నారని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా ధ్రువీకరిస్తున్నాం.

# ఫటాఫట్ బ్రేక్‌ఫాస్ట్



ఉరుకులు పరుగుల జీవితంలో చాలామంది చేసే అతిపెద్ద పొరపాటు బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయడం. రాత్రంతా ఖాళీ కడుపుతో ఉన్న మన శరీరానికి ఉదయం పూట సరైన పోషకాలు అందడం ఎంతో అవసరం. ముఖ్యంగా ప్రొటీన్ అధికంగా ఉండే అల్పాహారం తీసుకోవడం వల్ల కండరాల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, రోజంతా ఉత్సాహంగా పని చేయడానికి కావాల్సిన శక్తి లభిస్తుంది. కానీ, బ్రేక్‌ఫాస్ట్ తయారీకి టైమ్ వేస్ట్ అని చాలామంది బ్రంచ్‌కు మొగ్గు చూపుతున్నారు. కానీ, పదకొండు కొట్టే దాకా కడుపు మాడ్చుకోవం సరికాదని ఆహార నిపుణులు అంటున్నారు. అల్పాహారం తయారీకి సమయం వృథా అనే కదా మీ బాధ! ఈ వెరైటీలు ఫటాఫట్ చేసుకోవచ్చు. ప్రొటీన్ కంటెంట్ ఎక్కువగా ఉండే ఈ పదార్థాలను బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకుంటే.. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం. పనీర్ బుర్జీ: పనీర్ ప్రొటీన్‌కు నిలయం. ఇది చాలా త్వరగా జీర్ణం కావడమే కాకుండా రుచిగా కూడా ఉంటుంది. ఒక కప్పు తురిమిన పనీర్, ఒక చిన్న టమాటా, పచ్చిమిర్చి, పసుపు, ఉప్పు, కొద్దిగా నూనె లేదా నెయ్యి సిద్ధం చేసుకోవాలి. పాన్‌లో కొద్దిగా నూనె వేసి పోపు దినుసులు వేసి, తర్వాత టమాటాలు వేసి మగ్గనివ్వాలి. అందులో పసుపు, పచ్చిమిర్చి వేసి, తురిమిన పనీర్, ఉప్పు కలపాలి. 3-4 నిమిషాల పాటు వేయిస్తే పనీర్ బుర్జీ సిద్ధమవుతుంది. గ్రీక్ యోగర్ట్-నట్స్ బౌల్: వంట చేసే సమయం కూడా లేని వారికి ఇది బెస్ట్ ఆప్షన్. ఇది కేవలం ఐదు నిమిషాల్లోనే సిద్ధం చేసుకోవచ్చు. 1 కప్పు గ్రీక్ యోగర్ట్ (పెరుగు), బాదం పప్పులు, చియా విత్తనాలు, ఒక అరటిపండు, కొద్దిగా తేనె ఉంటే చాలు ఈ వెరైటీ రెడీ చేసుకోవచ్చు. ఒక గిన్నెలో పెరుగు తీసుకుని, పైన అరటిపండు ముకలు, బాదం, చియా విత్తనాలు వేసి చివర్లో కాస్త తేనే కలుపుకొంటే చాలు. చిటికెలో బ్రేక్‌ఫాస్ట్ సిద్ధంగా ఉంటుంది. శనగపిండి అట్లు: శాకాహారులకు శనగపిండి ఒక అద్భుతమైన ప్రొటీన్ వనరు. ఒక కప్పు శనగ పిండి, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, పసుపు, నీరు పక్కన పెట్టుకోండి. శనగపిండిని గంట జారుడుగా కలుపుకొని అందులో ఉల్లిపాయలు, మిర్చి, పసుపు మిక్స్ చేసకోండి. పెనంపై కొద్దిగా నూనె వేసి అట్లు పోసుకోవాలి. రెండు వైపులా ఎర్రగా కాల్చుకుంటే పోషకాలతో కూడిన బ్రేక్ ఫాస్ట్ రెడీ. మొలకలు-ఉడికించిన గుడ్డు: ఒక కప్పు మొలకెత్తిన గింజలు, రెండు ఉడికించిన గుడ్లు, నిమ్మరసం, మిరియాల పొడి, ఉప్పుతో దీనిని చేసుకోవచ్చు. ఒక గిన్నెలో మొలకలు తీసుకుని, నిమ్మరసం, ఉప్పు, మిరియాల పొడి కలపాలి. పైన ఉడికించిన గుడ్డు ముకలను పెట్టుకుని తింటే చాలాసేపటి వరకు ఆకలి వేయదు. సకినాల పిండి కలపడం ఒక కళ అయితే.. వాటిని చుట్టడం బ్రహ్మవిద్యే! అది అన్ని చేతులకూ చిక్కదు. ఎన్ని మెలికలు తిప్పామన్నది ఇక్కడ ముఖ్యం కాదు. అరచేతిలో పిండిని ఎంత కోమలంగా పట్టుకున్నామన్నది ఇంపార్టెంట్. పిండిముద్దను మూడువేళ్ల మధ్యగా బుజ్జగిస్తున్నట్టు జారవిడుస్తూ, మణికట్టుతో మాయాజాలం చేస్తూ.. వస్త్రంపై సకినం చుట్టాలి. పొందికగా అల్లుతూ, పద్ధతిగా చుట్టాలి. ఇలా చుట్టడంలో పట్టున్న పెద్దమ్మకు సంక్రాంతి సమయంలో తీరిక ఉండదు. వాడకట్టంతా ఆమె జాడ కోసం ఎదురుచూస్తుంటుంది. ఆమె అనుగ్రహం కోసం పడిగాపులు కాస్తుంటారు జనాలు. పెద్దమ్మకు తీరిక ఉన్న రోజునే మూకుడు పెట్టుకుంటామని బతిమాలుకుంటారు. 'మీ ఇంట్లో మూకుడున్న రోజు.. మేమంతా సాయంగా వస్తామ'ని మాటిస్తారు. 'ఇంట్లో పని ముగించుకున్న తర్వాత వస్తాలే!' అని ఆమె అన్నదో లేదో.. దణ్ణం పెట్టేసి.. పిండి సిద్ధం చేయడానికి పోలోమని వెళ్లిపోతారు. ఆ పెద్దమ్మ రావడంతోనే.. అంతా అలెర్ట్ అవుతారు. ఆ కళ గల మనిషి... పాత సినిమాల్లో అన్నపూర్ణమ్మ టైపు మెత్తటి మనస్తత్వం ఉన్నదైతే, వీళ్లకు పెద్ద రిలీఫ్. ఎన్నైనా సకినాల పర్వం సజావుగా ముగిస్తే అదే పదివేలు. సకినాలు మూకుడు నుంచి దించగానే.. కాస్త దోరగా, ఇంకాస్త మెత్తగా కటుకులా మారాయేమో అని దడ పుట్టిస్తాయి. కాస్త వేడి చల్లారక గానీ, అసలు బిరబిరలు మొదలుకావు. బోల్డ్‌గా చుట్టేస్తే బోలుగా వస్తాయనుకుంటే పొరపాటు. అలాగని పీలగా చుడితే.. అసలుకే ఎసరొస్తుంది. అతి మందం కాకుండా, మరీ మంద్రంగా కాకుండా... ఖరహరప్రియ జన్యమైన మధ్యమావతి రాగంలా కరాగ్రం నుంచి పిండిముద్ద ముద్దుగా దిగాలి. ఆ రాగంలోని ఐదు స్వరాల్లా ఐదు చుట్లు లయ తప్పకుండా శ్రుతిలో తిప్పాలి. అప్పుడు.. అదే రాగంలో అన్నమయ్య కట్టిన అదివో అల్లదివో శ్రీహరివాసం కీర్తనంత గొప్పగా సకినాలు సిద్ధమవుతాయి.

# జెన్ జీల నయా ట్రెండ్ - ట్రావెలింగ్‌లోనూ తమదైన మార్క్?!



ఈ తరం యువత విహారయాత్రల్లోనూ కొత్తదనం వెతుక్కుంటున్నారు. సందర్శక ప్రాంతాలకు వెళ్లామా, చూసొచ్చామా అని కాకుండా, ప్రత్యేకమైన ఇష్టాయిష్టాలు, అభిరుచులను పరిగణనలోకి తీసుకొని విహారయాత్రలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ట్రావెలింగ్ లోనూ కొత్త ట్రెండ్స్ కొనసాగుతున్నాయి. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

టెక్ డ్రైవ్ ట్రావెల్ : ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లాలనుకుంటే ముందుగానే ఇంటర్నెట్, గూగుల్ యాప్?, ఏఐని ఉపయోగించి అక్కడ చూడాల్సిన ప్రాంతాలను వర్చువల్?గా చూసేస్తున్నారు. ఆ మేరకు ట్రావెలింగ్?కు ప్లాన్ చేస్తున్నారు. ఆయా ప్రాంతాలకు వెళ్లినప్పుడు గైడ్? లేదా స్థానికుల నుంచి సాయం తీసుకోకుండా యాప్స్ ద్వారా భాషను అర్థం చేసుకుంటున్నారు.

***ఆఫ్ గ్రిడ్ :*** బాగా ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలను చూడటానికే చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే, జెన్? జీలు మాత్రం అలాంటి ప్రాంతాలకు వెళ్లడానికి ఆసక్తి చూపట్లేదు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందని, ఎవరికీ పెద్దగా తెలియని చోట్లకి వెళ్లాలనుకుంటుఎన్నారు. చిన్న వయసులోనే చర్మం ముడతలు పడుతోందా? – ఈ నేచురల్? టిప్స్? పాటిస్తే

**ప్యాషన్ :** హాలిడేస్ వచ్చాయని ఏదో ఒక ప్రాంతానికి వెళ్లొద్దామనే ఆలోచనను పక్కన పెట్టేస్తున్నారు. వారి ఇష్టాయిష్టాలు, అభిరుచికి తగిన ప్రాంతాన్ని వెతికి మరీ వెళ్తున్నారు. కొందరైతే సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకోవడానికి, ప్రశాంతతం కోసం కొన్ని ప్రదేశాలను ఎంపిక చేసుకని మరీ విహారయాత్రలకు వెళ్తున్నారు.

**క్వైట్‌కేషన్ :** వృత్తి ఉద్యోగాల్లో పని ఒత్తిడికి గురవుతున్న వారంతా ప్రపంచానికి, డిజిటల్ వినియోగానికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో సేదతీరాలని భావిస్తున్నారు. అందుకే, ప్రజలు ఉండని ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు ఎంచుకుంటున్నారు. అన్ని ఒత్తిళ్లను పెట్టి విశ్రాంతి తీసుకుంటున్నారు.

**రోడ్ ట్రిప్స్ :** రైలు, విమానాల్లో విహారయాత్రకు వెళ్లడం ఓల్డ్? ఫ్యాషన్ అంటున్నారు జెన్?జీ. ఈ తరం యువత ఎంత దూరమైనా సొంత బైకులు, కార్లులో వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. దారి పొడవునా కొత్త ప్రదేశాలను సందర్శిస్తూ తమను తాము తెలుసుకోవాలని భావిస్తున్నారు.

**సెట్ జెట్టింగ్ :** సినిమాల్లో చూపించే కొన్ని లొకేషన్స్ అందరిని అబ్బురపరిచేలా ఉంటాయి. కథలు, నవలల్లోని ప్రాంతాల గురించి వివరిస్తుంటారు. అలాంటి ప్రాంతాలను చూడటానికి ఈ తరం యువతీ యువకులంతా ఆసక్తి చూపిస్తున్నారు. టైం దొరికితే చాలు, ఆయా ప్రాంతాలకు బ్యాగ్ సర్దుకొని బయలుదేరుతున్నారు.

అడ్వెంచర్ ఈ తరం యువత సాహసకృత్యాలు చేసేందుకు బాగా ఇష్టపడుతున్నారు. అందుకే, రోజూ చేసే పనులకు బ్రేక్ ఇచ్చి అడ్వెంచర్ ట్రావెలింగ్ చేస్తున్నారు. ట్రెక్కింగ్, హైకింగ్, మౌంటెన్ క్లైంబింగ్, స్కూబా డైవింగ్, స్కై డైవింగ్.. ఇలా సాధారణ జీవితానికి భిన్నంగా, కొత్త ప్రదేశాలను సందర్శించడం లేదా కొత్త పనులు చేయడం వల్ల కలిగే అనుభూతిని ఆస్వాదిస్తున్నారు.

# భూమి ఇచ్చి వెళ్లకుంటే చంపేస్తామని బెదిరించారు.. వట్టినాగులపల్లి బాధితుల ఆవేదన

హైదరాబాద్:దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకు ంటు న్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పా రు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలి పారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను



హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు. హైకోర్టుకు వెళ్తే పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆదేశించిందని తెలిపారు.దీపావళి పండుగ తర్వాత నుంచి చాలా ఆందోళనగా ఉన్నామని వట్టినాగులపల్లి బాధితురాలు పల్లవి షా తెలిపారు. మా భూమి ఇవ్వాలని పొంగులేటి మనుషులు కోరినా నిరాకరించామని పేర్కొన్నారు. మేం 50 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం.. మాకు వేరే జాగా వద్దని అన్నామని చెప్పారు. అక్కడిస్తాం.. ఇక్కడిస్తామని మమ్మల్ని ఎంతో మభ్యపెట్టారని తెలిపారు. కిలోమీటర్ ఉన్న కాంపౌండ్ వాల్‌ను రాత్రికి రాత్రే కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశామని తెలిపారు. అదే రోజు రాత్రి 70 మంది గూండాలు వచ్చి మా గార్డులను బంధించారని వాపోయారు. మొబైల్స్ గుంజు కున్నారు.. తెల్లవారుజాము వరకు నిర్బం ధించారని తెలిపారు.

## రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ తిమ్మాజీపేట ఎస్సై




నాగర్ కర్నూల్ : తిమ్మాజిపేట మండల ఎస్సై ఏసీబీకి పట్టుబడ్డారు. ఒక కేసుకు సంబంధించి ఈనెల 7 తేదీన ఒక వ్యక్తి నుంచి రూ. 30 వేలు లంచం ఎస్సై డిమాండ్ చేశాడు. ఈ మేరకు సోమవారం 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా సోమవారం మహబూబ్ నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి ఏసీబీ డీఎస్పీ వివరాలు వెల్లడించారు. ఇసుక సరఫరా చేస్తున్న ఓ వ్యక్తికి సంబంధించిన ట్రాక్టర్, జేసీబీని పట్టుకొని ఈనెల 5న ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసి వివరాలను నాగర్ కర్నూల్ జిల్లా మైనింగ్ అధికారులకు తెలిపారు. మైనింగ్ అధికారులు ఆ వాహనాలకు రూ. 60 వేలు ఫైన్ వేశారు. ఈ డబ్బులను ఈనెల 7వ తేదీన చెల్లించి వాహనాల రిలీజ్ కోసం పత్రాలను తెచ్చి ఎస్సైకి అందజేశాడు.అయితే ఎస్సై రూ. 30 వేలు ఇస్తేనే వాహనాలను విడుదల చేస్తామని డిమాండ్ చేశారు. మైనింగ్ ఫైన్ కట్టడంతో పాటు, మళ్లీ రూ. 30 వేలు కట్టవలసి రావడంతో వాయిస్ రికార్డింగ్‌లు, రూ. 20వేలు చెల్లించిన ఆశ్రయించాడు.

# టెన్త్ స్టూడెంట్‌పై టీచర్ అఘాయిత్యం.. సీక్రెట్ కెమెరాలో రికార్డ్

నారాయణపేట:పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యా యులు వారి జీవితాలను నాశనం చేస్తున్న ఘటనలు దేశవ్యాప్తంగా అనేక చోట్ల చోటు చేసుకుంటున్నాయి. తాజాగా తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట జిల్లాలోని మద్దూరు పాఠశాలలో చోటు చేసుకున్న ఘటన ఉపాధ్యాయ వృత్తికే మచ్చ తీసుకొచ్చింది. బాలికపైన ఉపాధ్యాయుడి అఘాయిత్యం55 సంవత్సరాల స్వామి అనే ఉపాధ్యాయుడు మార్చి 7వ తేదీన పదవ తరగతి విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించి బాలికను కంప్యూటర్ ల్యాబ్ లోకి తీసుకుని వెళ్లి ముద్దు పెట్టుకున్నాడు. సీసీటీవీ పనిచేయదని భావించిన స్వామి ఈ దారుణానికి ఒడిగట్టాడు. అయితే అతని ప్రవర్తనపైన అనుమానంతో మరొక



ఉపాధ్యాయుడు సీక్రెట్ కెమెరాను పెట్టడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.సీక్రెట్ కెమెరా పెట్టి రికార్డ్ చేసిన ఉపాధ్యాయుడు ఈ అఘాయిత్యం తాలూకు వీడియోను రికార్డు చేసిన తోటి ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయుడు దగ్గరకు తీసుకువెళ్ళాడు. పాఠశాల పరువు పోతుందన్న ఉద్దేశంతో ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వలేదు. స్థానిక సర్పంచ్ భర్తతో పాటు మరో నలుగురు వ్యక్తులు సాయంతో బాధితురాలు కుటుంబానికి డబ్బు ఆశ చూపి ఈ విషయం బయటకు రాకుండా ప్రయత్నం చేశారు.బాలికపై అత్యా చారానికి పాల్పడుతున్న టీచర్‌తర్వాత కొద్ది రోజులకు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో, ఈ వ్యవహారం పోలీ సుల దగ్గరకు చేరింది. దీంతో పోలీసులు కేసు నమోదుచేసి బాధితురాలు స్టేట్మెంట్ ను రికార్డ్ చేశారు. ఈ వ్యవహారంలో స్వామి గతంలోనూ బాలిక ఇంటికి వెళ్లి బాలికపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో పోలీసులు ప్రధాన నిందితుడు స్వామిపైన అత్యాచారంతో పాటు పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులో సాక్షాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన హెడ్మాస్టర్ తో పాటు మరో ఉపాధ్యాయుడు, ఐదుగురు ప్రైవేట్ వ్యక్తులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. ఇక ఈ కేసులో మరొక షాకింగ్ ట్విస్ట్ ఏంటి అంటే సీక్రెట్ కెమెరా పెట్టి వీడియో తీసిన ఉపాధ్యాయుడు, బాలికపై అత్యాచారానికి పాల్పడుతున్న ఉపాధ్యాయుడిని 20 లక్షలు ఇవ్వాలని, ఇవ్వకపోతే ఈ వ్యవహారాన్ని బయటపెడతానని బెదిరించినట్లు సమాచారం. స్వామి ఆ డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడం తోనే వీడియో లీక్ అయిందని తెలుస్తోంది.

## రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో వాటర్ బెల్ ప్రోగ్రాం

ధర్మారం,మార్చి 30 : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వినూత్నంగా వాటర్ బెల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఒంటి పూట బడులు నిర్వహిస్తున్న క్రమంలో ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని పిల్లలలో డీహైడ్రేషన్ లోనుకాకుండా ఉండడానికి వాటర్ బెల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం7-45 కు పాఠశాల ప్రారంభమై మధ్యాహ్నం 12-30 వరకు ముగుస్తుంది.ఈ క్రమంలో పాఠశాల పనిచేసే సమయంలో 3 సార్లు అనగా ఉదయం 9, 10, 11 వాటర్ బెల్ కొట్టగానే విద్యార్థులు వాటర్ బాటిల్ లో తెచ్చుకున్న నీటిని తాగుతున్నారు. కాగా, ఈ పాఠశాలలో సముద్రాల వంశీమోహనా



చార్యులు తన సొంత డబ్బులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు స్వచ్ఛమైన నీటిని తాగుతున్నారు. వేసవిలో విద్యార్థులు డీహైడ్రేషన్‌కు లోన్ అయ్యే ప్రమాదం ఉందనే ఆలోచనతో ఈ వాటర్ బెల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల హెచ్‌ఎం వంశీ మోహనాచార్యులు తెలిపారు.

## ఇవాళ సేమ్ సీన్ రిపీట్.. శాసన మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్




హైదరాబాద్:అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసన మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఒక్క రోజు సమా వేశాలకు హాజరుకాకుండా బహిష్కరిస్తున్నట్లుగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు.రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ అవినీతి, అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వారిని సస్పెండ్ చేసింది. అసెంబ్లీ సెషన్ ముగిసేవరకూ సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరించింది. దీంతో పొంగులేటి కంపెనీ అవినీతిపై ఇవాళ మం డలిలో బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. పొంగులేటిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ క్రమంలో అవినీతిపై సమాధానం చెప్పలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా మండలి బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇలా మండలి సభ్యులపై సస్పెన్షన్ వేటు పడటం ఇదే తొలిసారి కావడం గమ నార్హం. కాగా, సస్పెన్షన్‌కు తెలిపారు.

# శివయ్య పిలుస్తున్నాడంటూ లేఖ.. యువతి అదృశ్యం

హైదరాబాద్:హైదరాబాద్‌లో చోటుచేసుకున్న ఓ షాకింగ్ ఘటన ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీ యాంశంగా మారింది. శివయ్య పిలుస్తు న్నాడంటూ లేఖ రాసిన మేడిపల్లి ప్రాంతానికి చెందిన 19 ఏళ్ల యువతి.. ఇంటి నుంచి అదృశ్య మవడం కుటుంబ సభ్యులను కలవరప రిచింది. ఇక యువతి కనిపించకపోవ డంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించారు. పరిసర ప్రాం తాల్లో సీసీటీవీ ఫుటేజ్ సేకరించి యువతి చివరి సారిగా ఎక్కడ కనిపించిందన్న దానిపై దృష్టి సారించారు.డిప్రెషన్ లేఖతో మిస్టరీ.. కాగా సదరు యువతి తల్లిదండ్రులతో కలిసి మేడిపల్లి ప్రాంతంలో నివసిస్తోంది. అయితే



రెండ్రోజుల క్రితం ఆమె ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఇంట్లో వెతికిన సమయంలో కుటుంబ సభ్యులకు ఒక లేఖ కనిపించింది. ఆ లేఖలో తాను డిప్రెషన్‌లో ఉన్నానని.. "తనను శివయ్య పిలుస్తున్నాడు" అని, అందుకే ఆయన దగ్గరకు వెళ్తున్నానని పేర్కొంది.అయితే దర్యాప్తులో భాగంగా యువతికి గతంలో ఓ యువకుడితో పరిచయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు ఆమెను మందలించారని సమాచారం. ఆ తర్వాత నుంచి ఆమె ఆ యువకుడితో మాట్లాడటం మానేసిందని కుటుంబం చెబుతోంది. ఈ నేపథ్యంలో పోలీసులు ప్రేమ వ్యవహారం కోణంలో కూడా విచారణ కొనసాగిస్తున్నారు.మానసిక ఒత్తిడి కారణమా?యువతి లేఖలో డిప్రెషన్ గురించి ప్రస్తావించడంతో, ఆమె మానసిక పరిస్థితి కూడా ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇటీవల ఆమె ప్రవ ర్తనలో ఎలాంటి మార్పులు వచ్చాయో కుటుంబ సభ్యులను ప్రశ్నిస్తూ, ఆమె స్నేహితులు, కాలేజ్ పరిచ యాలను కూడా విచారిస్తున్నారు. అలానే యువతి మొబైల్ ఫోన్ కాల్ డేటా, సోషల్ మీడియా యాక్టివిటీని పరిశీలిస్తూ ఆమె ఆచ నాకీ కోసం ప్రత్యేక రంగంలోకి దించారు.

# సభాపర్వం: హేట్ స్పీచ్ బిల్లుపై రచ్చ.. బీజేపీ, బీఆర్ఎస్ వాదన ఇదే

హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర శాసనసభ పర్వం మార్చి 16వ తేదీన ప్రారంభమై బడ్జెట్ చర్చలతో, అనేక కీలక బిల్లుల ఆమోదాలతో కొనసాగుతుంది. ఈరోజు శాసనసభ పర్వంలో చివరి రోజు కావ డంతో నేడు తెలంగాణ శాసనసభలో తెలంగాణ విద్వేష ప్రసంగాలు, విద్వేష నేరాల నివారణ బిల్లు-2026 ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టారు. హేట్ స్పీచ్ బిల్లుపై మంత్రి పొన్నం ప్రభాకర్‌గంగా-జమున తహజీబ్‌కు నిలయమైన తెలంగాణలో ఇటీవల డిజిటల్, సోషల్ మీడియా వేదికల ద్వారా విద్వేషపూరిత ఘటనలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మతం, కులం, జాతి, భాష, లింగ భే దాల ఆధారంగా శత్రుత్వాన్ని పెంచే ఇటువంటి ప్రసంగాలు సామాజిక సామరస్యానికి మరియు ప్రజా శాంతిభద్రతలకు తీవ్ర హాని కలిగిస్తు న్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొ న్నారు.విద్వేష నేరాలతో సమాజంలో అసమ్మతిసమానత్వం, గౌరవం వంటి మౌలిక రాజ్యాంగ విలువలను రక్షించడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ విద్వేష నేరాలు సమాజంలో అసమ్మతిని ప్రోత్సహిస్తున్నాయని, వీటిని అరికట్టడం ద్వారానే రాష్ట్ర పౌరులందరికీ భద్రత కల్పించవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.బిల్లును వ్యతిరేకించిన బీజేపీఅయితే తెలంగాణ విద్వేష ప్రసంగాలు, విద్వేష నేరాల నివారణ బిల్లు-




2026 ను బిజెపి అసెంబ్లీలో వ్యతిరేకించింది. ఈ మేరకు బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టిందని ఆరోపించారు. నేరం రుజువు కాకుండానే జైలుకు పంపిస్తారా.. అని ప్రశ్నించారు.భావ ప్రకటనా స్వేచ్ఛను హరించటమే అన్న బీజేపీ ఎమ్మెల్యే లుమరో నేత పాయల్ శంకర్ మాట్లాడుతూ... ఈ బిల్లు ప్రజాస్వామ్యానికి హానికరమని అన్నారు. తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాను అణచివేసేందుకు ఈ బిల్లును తీసుకువచ్చినట్లు విమర్శించారు. ఇది భారత రాజ్యాంగం ఇచ్చిన భావ ప్రకటనా స్వేచ్ఛను హరించటమే అన్నారు.మరోవైపు ప్రభుత్వం తన విమర్శకుల నోళ్లు మూయించే ఉద్దేశంతో తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ బిల్లు వంటి నిరంకుశ చట్టాలను తీసుకువస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ మండిపడ్డారు.

## అత్తాపూర్‌లో దారుణం.. మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారం



హైదరాబాద్: హైదరాబాద్‌లోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. హసన్ నగర్‌లో మతిస్థిమితం లేని ఓ యువతిపై ఓ వ్యక్తి అత్యా చారానికి పాల్పడ్డాడు.యువతి ఒంటరిగా ఉన్నది గమనించిన వ్యక్తి.. ఇంట్లోకి చొరబడి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. అనంతరం అక్కడి పారిపోయాడు. ఆ తర్వాత ఇంటికి వచ్చిన కుటుంబసభ్యులు ఇది గమనించి అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదే ప్రాంతానికి చెందిన అఖిల్‌గా గుర్తించారు. అతడిని అరెస్టు చేశారు.

# ఉచిత బస్సు ప్రయాణం లో కీలక మార్పు, ఇక ఆ కష్టాలకు చెక్

హైదరాబాద్:ఉచిత బస్సు పథకం పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహాలక్ష్మి పథకం కొత్త రికార్డు నెలకొల్పింది. ఈ సమయంలో కొత్త మార్పులు తీసుకొస్తోంది. ఇప్పటి వరకు మహాలక్ష్మి పథకం ద్వారా రూ 10 వేల కోట్లు మహిళలకు లబ్ది జరిగినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో, ఈ పథకం అమలులో గుర్తించిన సమస్యల పరిష్కారానికి నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి పథకం లబ్ది దారుల కోసం కొత్త విధానం అమలు చేయనున్నట్లు వెల్లడించింది.

తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. ఈ పథకం ఇప్పటి వరకు రూ 10 వేల కోట్ల మేర మహిళలకు లబ్ది చేకూర్చినట్లు [illegible] అధికారికంగా ప్రకటన చేసింది. 2023 డిసెంబర్ 9న పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రారంభించారు. కాగా, 2026, మార్చి 29 నాటికి 290 కోట్లకు పైగా జీరో టికెట్లను మహిళలకు జారీ చేశారు. దీంతో ఈ పథకం కోసం రూ. 10,000 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. అదే విధంగా ఈ పథకం ఆదరణ భారీగా పెరుగుతోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగింది. గతంలో 40 శాతంగా ఉండగా.. ఇప్పుడు 67 శాతానికి చేరింది. ప్రతిరోజూ సగటున 35 లక్షల మందికిపైగా




మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. మహిళలకు జీరో టికెట్ జారీ చేస్తుండగా.. వీటి టిక్కెట్ల విలువను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ రూపంలో ఆర్టీసీకి చెల్లిస్తోంది. దీని వల్ల ఆర్టీసీకి కూడా ఆదాయం పెరుగుతుంది. ఇదే సమయంలో మహిళల కోసం ప్రభుత్వం మరో కీలక నిర్ణయం అమలుకు సిద్దమైంది.

లబ్దిదారులకు ఆధార్ అవసరం లేకుండా స్మార్ట్ కార్డులు

మహాలక్ష్మి పథకం అమలు కోసం ఇప్పటి వరకు ఆధార్ కార్డు చూపించి జీరో టికెట్ ద్వారా బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. అయితే, ఆధార్ కార్డుల్లో ఉన్న సాంకేతిక.. ముద్రణ సమస్యలు.. అందులో చూపిస్తున్న ప్రాంతాలతో కొందరు మహిళలు ఇబ్బంది పడుతున్నారు. ప్రయాణం సమయంలో వారి అనుమతి కండెక్టర్లకు సమస్యగా మారుతోంది. ఇదే అంశం పైన పలు ప్రాంతాల్లో వాగ్వాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో.. మహాలక్ష్మి పథకాన్ని మరింత సరళతరం చేసేందుకు చిప్ ఆధారిత స్మార్ట్ కార్డుల వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి చెప్పారు. ఆధార్ కార్డు చూపించాల్సిన అవసరం లేకుండానే స్మార్ట్ కార్డులు ద్వారా మహిళల ఉచిత ప్రయాణం చేసేందుకు ఇక నుంచి ఆధార్ తో అవసరం లేకుండానే ఈ కార్డుల ద్వారా కొనసాగేలా నిర్ణయం తీసుకున్నారు. ఇక.. పెరుగుతున్న ప్రయాణీకులకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది.

## గద్వాలలో పెయింటింగ్ షాపులో అగ్నిప్రమాదం.. 35 లక్షల మేర నష్టం



గద్వాల జిల్లా : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని చిన్న అగ్రహారం సమీపంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఓ పెయింటింగ్ షాపులో సోమ వారం తెల్లవారుజామున మంటలు చెలరే గడంతో పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 35లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని షాపు యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం తెల్లవారు జామున షాపు దగ్గర మంటలు ఎగిసిపడటంతో ఇది గమనించిన స్థానికులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందు కున్న వెంటనే అగ్ని మాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకొ చ్చారు. కానీ అప్పటికే షాపులోని పెయింట్ డబ్బాలు, ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి.అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ముగిసిన ఎర్రజెండా శకం..



**అమరావతి :** దశాబ్దాల కాలంగా ఏజెన్సీ ప్రాంతాలను, అటవీ గ్రామాలను వణికించిన తుపాకీ గొట్టం నేడు నిశ్శబ్దమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఇదొక చారిత్రాత్మక ఘట్టం. మార్చి 31వ తేదీని గడువుగా విధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో, రాష్ట్రంలో నక్సలిజం దాదాపు కనుమంగైపోయింది. నేడు ఆంధ్రప్రదేశ్ ఒక నక్సల్స్ రహిత రాష్ట్రం అని పోలీసులు సగర్వంగా ప్రకటిస్తున్నారు. లొంగుబాటు బాటలో అగ్రనేతలు.. ఈ విజయయాత్రలో అత్యంత కీలకమైన అంశం ఏమిట ంటే.. సుమారు 36 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉంటూ, ఉద్యమాన్ని నడిపించిన అగ్రనేతలు సైతం జనజీవన స్రవంతిలోకి రావడం. ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రత్యేక జోనల్ కమిటీ కార్యదర్శి చెల్లూరి నారాయణ రావు అలియాస్ సురేష్ తన అనుచరులతో కలిసి పోలీసుల ముందు లొంగిపోయారు. నారాయణ రావు తలపై రూ. 25 లక్షల భారీ రివార్డు ఉందంటేనే ఆయన ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చు. ఆయనతో పాటు కర్తం లచ్చు (రూ. 5 లక్షల రివార్డు), పోడియం రాజే, ముచ్చిక మాస, మడవి జోగి, కర్తం అడామే (తలో రూ. 4 లక్షల రివార్డు), మాదివి అడామా, ముచ్చిక లక్ష్మణ్, కడితి హుర్రే (తలో రూ. 1 లక్ష రివార్డు) వంటి ముఖ్య నేతలు లొంగిపోయారు. వీరికి ప్రభుత్వం తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ. 20,000 అందజేసి, కొత్త జీవితాన్ని ప్రారంభిం చేందుకు భరోసా కల్పించింది. పోలీసుల ఉక్కుపాదం.. నక్సలిజం అంతం వెనుక ఏపీ పోలీసుల అలుపెరుగని పోరాటం ఉంది. ఇటీవలి కాలంలో జరిగిన వివిధ ఎదురుకాల్పుల్లో 18 మంది నక్సల్స్ మరణించగా, కృష్ణా, ఏలూరు, ఎన్టీఆర్, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో అల్లర్లు సృష్టించేందుకు మావోయిస్టులు వేసిన కుట్రలను పోలీసులు చాకచక్యంగా భగ్నం చేశారు. ఈ ఆపరేషన్లలో 50 మంది దళ సభ్యులను అరెస్టు చేశారు. మొత్తంగా 106 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరి నుంచి 120కి పైగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఇన్సాస్ రైఫిళ్లు, బి.జి.ఎల్.లు, .303 రైఫిళ్లు, భారీగా పేలుడు పదార్థాలు ఉన్నాయి. తుపాకీ గొట్టం ద్వారా మార్పు రాదు.. కేవలం అభివృద్ధి , శాంతితోనే ప్రగతి సాధ్యమని నక్సల్స్ గుర్తించాలి. తప్పు తెలుసుకుని వస్తున్న వారికి మేము స్వాగతం పలుకుతున్నామని పోలీస్ ఉన్నతాధికారుల ప్రకటించారు. గతంలో అగ్రనేతగా ఉన్న గణపతి వంటి వారు ప్రస్తుతం రాష్ట్రంలో లేరని, ఇతర రాష్ట్రాల విషయాల గురించి మాట్లాడలేమని అధికారులు స్పష్టం చేశారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇప్పుడు పూర్తి శాంతి నెలకొందని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. లొంగిపోయిన వారిపై చట్టపరమైన ప్రక్రియ యథావిధిగా జరుగుతుందని, అదే సమయంలో వారి పునరావాసానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు. హింస వల్ల సాధించేదేమీ లేదని, అభివృద్ధి పథంలో భాగస్వామ్యం కావాలని ప్రభుత్వం సత్ఫలితాలను ఇచ్చింది.

# విజయవాడలో నాన్ వెజ్ బంద్



**విజయవాడ:** విజయవాడనాన్–వెజ్ మార్కెట్లు బంద్ కాబోతున్నాయి. చికెన్, మటన్, చేపలు సహా ఏ మాంసాహారం కూడా అమ్మకుండా మున్సిపల్ కార్పోరేషన్ నిషేధాజ్ఞలు విధిస్తోంది. అధికా రుల ఆదేశాల్ని ఆయా మార్కెట్లో విక్రయ దారులు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. లేకపోతే కేసులు నమోదు చేయడంతో పాటు ఇతర చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చ రికలు జారీ చేస్తున్నారు. నిషేధం ఇవాళ రాత్రి నుంచే అమల్లోకి వస్తుంది. రేపు (మంగళవారం) మహావీర్ జయంతి సందర్భంగా విజయవాడ నగర పరిధిలోని అన్ని నాన్ వెజ్ మార్కెట్లకు అధికారులు సెలవు ప్రకటించారు. కబేళాలతో పాటు చేపల మార్కెట్లు, చికెన్, మటన్ షాపుల్ని కూడా ఇవాళ రాత్రి నుంచి బంద్ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. రేపు మహావీర్ జయంతి కావడంతో ఇవాళ రాత్రి నుంచే నాన్ వెజ్ అమ్మకాలు నిలిపేస్తున్నారు. కాబట్టి ఎలాంటి జంతువులను వధించడం కానీ, అనుమతి లేకుండా షాపులు తెరచి విక్రయాలకు ప్రయత్నించడం కానీ చేయొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అనుమతి లేకుండా ఆయా చర్యలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాబట్టి మటన్, చికెన్, చేపలు, హోల్ సేల్, రిటైల్ వ్యాపారులు కూడా షాపులు, మార్కెట్లు మూసేసి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరుతున్నారు.

# విశాఖలో దారుణం: ప్రియురాలిని హతమార్చి, ముక్కలుగా కోసి ఫ్రిజ్లో పెట్టిన నేవీ ఉద్యోగి




**విశాఖపట్నం:** విశాఖపట్నంలో దారుణ హత్య జరిగింది. ఓ నేవీ ఉద్యోగి ప్రియురాలిని అత్యంత కిరా తక ంగా హత్య చేసి ఆమె శరీర భాగాలను కట్ చేసి, ఫ్రిజ్లో పెట్టాడు. సినిమాలు, వెబ్ సీరీస్ ల ప్రభా వంతో ఇలాంటి దారుణాలు చాలా ఎక్కువ య్యాయి. ఈ దారుణ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ప్రియురాలిని హతమార్చిన నేవీ ఉద్యోగివిజయనగరం జిల్లా రాజాంకు చెందిన నేవీ టెక్నీషియన్ చింతాడ రవీంద్ర విశాఖపట్నంలోని ఎల్బీనగర్ లో నివసి స్తున్నాడు. రవీంద్ర భార్య నెల రోజుల క్రితం పుట్టింటికి వెళ్ళింది. గతంలో రవీంద్రకు విశాఖకు చెందిన మౌనికతో పరిచయం ఉంది. ఈ క్రమంలో అతను ఆమెను తను ఉండే ఫ్లాట్ కి రమ్మని పిలిచి దారుణంగా హత్య చేశాడు. ఆమె శరీర భాగాలను ఫ్రిజ్లో భద్రపరిచాడు. ఇక ఈ హత్య ఆదివారం మధ్యాహ్నం జరిగినట్టు సమాచారం. ఫ్రిజ్లో రెండు మూటలలో కట్టి పెట్టిన మౌనిక శరీర భాగాలుహత్య చేసిన అనంతరం రవీంద్రకు ఏం చేయాలో పాలుపోక శ్రీకాకుళంలో ఉన్న స్నేహితుడికి తెలియజేశాడు. దీ

# ఏపీ, తెలంగాణలో జనగణన ఇవ్వాల్సిన వివరాలు, మార్గదర్శకాలు



**అమరావతి :** ఏప్రిల్ 1 నుంచి జనగణన–2027 ప్రక్రియ మొదటి దశ ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి ప్రత్యే క మొబైల్ యాప్ ద్వారా హౌజ్ లిస్టింగ్ – హౌ జింగ్ సెన్సస్ ను నిర్వహించనున్నారు. తొలి సారిగా ప్రజలకు స్వయంగా తమ వివరాలను సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్‌లో నమోదు చేసు కునే అవకాశాన్ని ఇచ్చారు. ఈ క్రమంలో ప్రజల సందేహాలను తీర్చేందు కు తరుచుగా అడిగే 33 ప్రశ్నల సమాధానాలను ఆ పోర్టల్‌లో పొందుపర్చారు. తెలుగు రాష్ట్రాల్లో జనగణన పై పూర్తి వివరాలను వెల్లడించారు. ఏపీ, తెలంగాణలో రెండు విడతల్లో జనగణన జరుగుతుందని సెన్సస్ రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ తెలిపారు. ఏపీలో మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇళ్ల సర్వే జరుగుతుందని వెల్లడించారు. ఏప్రిల్ 16వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం ఇస్తామన్నారు. ఇక, తెలంగాణలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల సర్వే జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 26వ తేదీ నుంచి మే 10 తేదీ వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం ఉంటుందని అన్నారు. జనాభా లెక్కల వివరాలన్నీ గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో ప్రజలు సొంతంగా జనాభా లెక్కల వెబ్‌సైట్‌లో ఇళ్ల సర్వే వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. వివరాల సేకరణ.. గోప్యంగా సమాచారంఇళ్ల సర్వేలో ఇంటి పరిస్థితి, ఇంటి వసతులు, వస్తువులు, ఇల్లు ఎస్సీ, ఎస్టీలకు చెందినదా వంటి 34 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని సెన్సస్ రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ చెప్పారు. తొలివిడతలో గృహాల లెక్కింపు ఉంటుందని.. ప్రతీ ఇంటి పరిస్థితి, సౌకర్యాలు, ఆస్తులు తదితర వివరాలు సేకరిస్తామన్నారు. ఏప్రిల్, సెప్టెంబర్ మధ్య 30 రోజులపాటు హౌస్ లిస్టింగ్ జరుగుతుందని వివరించారు. హౌస్ లిస్టింగ్‌కు నెలరోజుల ముందు సెల్ఫ్ ఎన్యు మరేషన్ కు 15 రోజులపాటు అవకాశం ఉంటు ందని వెల్లడించారు. సామాజిక, సాం స్కృతిక, ఆర్థిక పరిస్థితుల వివరాలతో చెప్పారు.

# గ్యాస్ సిలిండర్ తేలేదని ఫినాయిల్ తాగింది



**అనంతపురం జిల్లా :** అది ఒక సామాన్య మధ్యతరగతి సంసారం. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి. ఆ ఇంట్లో పొయ్యి వెలగాలన్నా, ఆకలి తీరాలన్నా కట్టెల పొయ్యే దిక్కు అయింది. మూడు నెలలుగా సాగుతున్న ఆ ఇల్లాలు ఆవేదన.. ఆదివారం నాడు ఒక పెను విషాదానికి దారితీసింది. గ్యాస్ సిలిండర్ తీసుకురావడం లేదన్న చిన్న గొడవ, ఒక ప్రాణాన్ని బలిగొనేంత వరకు వెళ్ళింది. అనంతపురం జిల్లా గుత్తి మండలం తొండపాడు గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. తొండపాడు గ్రామానికి చెందిన హరికృష్ణ, మహాలక్ష్మి దంపతులు గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారి ఇంట్లో గ్యాస్ సిలిండర్ ఖాళీ అయ్యి అప్పుడే మూడు నెలలు గడిచిపోయింది. "సిలిండర్ తీసుకురా.. పొగచూరిన కట్టెల పొయ్యి మీద వంట చేయలేకపోతున్నా" అని మహాలక్ష్మి తన భర్తను ఎన్నోసార్లు వేడుకుంది. కానీ, చేతిలో చిల్లిగవ్వ లేక, డబ్బులు సర్దుబాటు కాక హరికృష్ణ రోజులు నెట్టుకొచ్చాడు. చేసేది లేక ఆ ఇల్లాలు కళ్లలో నీళ్లు కారుతున్నా, పొయ్యి ఊదుతూ మూడు నెలలుగా వంట చేస్తూనే ఉంది. ఎట్టకేలకు ఆదివారం నాడు కొంత డబ్బు చేతికి అందడంతో హరికృష్ణ గ్యాస్ సిలిండర్ కోసం గుత్తి పట్టణానికి వెళ్ళాడు. ఈరోజైనా సిలిండర్ వస్తుందని, తన కష్టాలు తీరుతాయని మహాలక్ష్మి ఎంతో ఆశగా ఎదురుచూసింది. కానీ విధి వెక్కిరించింది. పట్టణంలో సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో హరికృష్ణ మళ్ళీ ఖాళీ చేతులతోనే ఇంటికి చేరుకున్నాడు. మూడు నెలల నిరీక్షణ, భర్త మళ్ళీ ఖాళీగా రావడం చూసిన మహాలక్ష్మిలో సహనం నశించింది. తన కష్టాన్ని ఎవరూ గుర్తించడం లేదన్న ఆవేదనతో క్షణికావేశంలో ఇంట్లో ఉన్న ఫినాయిల్ తాగేసింది. కొంతసేపటికి మహాలక్ష్మి అపస్మారక స్థితిలో పడి ఉండటం గమనించిన కుటుంబ సభ్యులు హాహాకారాలు చేస్తూ ఆమెను గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు సకాలంలో స్పందించి చికిత్స అందించడంతో మహాలక్ష్మి ప్రాణాపాయం నుంచి బయటపడింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. చిన్నపాటి ఆర్థిక ఇబ్బందులు, గృహ అవసరాల విషయంలో వచ్చే గొడవలు ఒకరి ప్రాణం మీదకు తీసుకురావడం చర్చనీయాంశంగా మారింది

# ఏపీలో డీజీపీ ఎదుట మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు చెల్లూరి నారాయణరావు లొంగుబాటు



**అమరావతి :** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు , ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి చెల్లూరి నారాయణరావు అలియాస్ సోమన్న ఏపీ డీజీపీ ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు స్పెషల్ జోనల్ కమిటీ ,డివిజనల్, ఏరియా కమిటీలకు చెందిన మావోయిస్టులు ఆయుధలతో లొంగిపోయారని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మీడియాకు వెల్లడించారు. ఆంధ్రలో ఎవరూ అండర్‌గ్రౌండ్ క్యాడర్ లేరని తెలిపారు. గణపతి ఆంధ్రలో లేని కారణంగా ఆయన గురించి మాట్లాడడం సరికాదన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా పార్టీ సైద్ధాంతిక రాజకీయ స్థాయిని పెంచుకోవడం, అందుకు అనుగుణంగా ఎత్తుగడలు రూపకల్పన చేయకపోవడం , వాస్తవ పరిస్థితులకు సంబంధం లేని నిర్ణయాలు తీసుకోలేక పోవడం వల్ల దేశవ్యాప్తంగా పార్టీకి నష్టం జరిగిందని తెలిపారు.

## టీటీడీకి భక్తులు రూ.2 కోట్ల విరాళం అందజేత



**తిరుమల :** భక్తగ్రేసరుడు వేంకటేశ్వర స్వామికి ఇద్దరు భక్తులు రూ.2కోట్లు విరాళం అందజేశారు. బెంగుళూరుకు చెందిన బిల్వ ఇన్ఫ్రా సంస్థ టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ఎండీ ప్రవీణ్ ఎస్.నాయర్ తిరుమలలోని రంగనాయకుల మండపంలో ఆలయ పేష్కార్ రామకృష్ణ కు విరాళం డీడీని అందజేశారు. అదేవిధంగా విశాఖపట్నానికి చెందిన దేవి ఫిషరీస్ సంస్థ టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ. 1,01,25,000 విరాళంగా అందించింది.

# ఏపీ, తెలంగాణలో రెండు కొత్త ఎయిర్‌పోర్ట్‌లకు గ్రీన్ సిగ్నల్





**అమరావతి :** తెలుగు రాష్ట్రాలకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీ, తెలంగాణలో మరో రెండు కొత్త ఏయిర్ పోర్టుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ంది. ఏపీలో భోగాపురం విమానాశ్రయం ఆపరేషన్స్ త్వరలో ప్రారంభించేందుకు సిద్ధమైంది. మామునూరు విమానాశ్రయం శంకుస్థాపనకు ముహూర్తం సిద్ధం చేసారు. ఉడాన్ 2.0లో భాగంగా రెండు రాష్ట్రాల్లో నిర్మించనున్న కొత్త విమానాశ్రయాలపై రెండు ప్రభు త్వాల తో చర్చల తరువాత ఎక్కడ నిర్మించాలనేది నిర్ణయించారు. ఏపీ, తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఉడాన్ 2.0లో భాగంగా రెండు రాష్ట్రాల్లో నిర్మించనున్న కొత్త విమానాశ్రయాలపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటన చేశారు. ఏపీలో మరో కొత్త ఎయిర్ పోర్టు పైన స్పష్టత ఇచ్చారు. కొత్త విమానాశ్రయం పల్నాడు జిల్లాలోని నాగార్జున సాగర్ వద్ద కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మించనున్నట్లు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. ఇక తెలంగాణలోని ఆదిలాబాద్‌లో కూడా విమానాశ్రయం నిర్మిస్తామన్నారు. దీని వల్ల ఆ రెండు ప్రాంతాలకు ఎయిర్ కనెక్టివిటీ లభిస్తుందని, లాజిస్టిక్స్ రంగం అభివృద్ధి చేయడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రస్తుతం ఆదిలాబాద్‌లో ఎయిర్‌ఫోర్స్ ఎయిర్‌స్ట్రిప్ రక్షణశాఖ ఆధీనంలో ఉందని, దాని పక్కన అదనపు భూమిని సేకరించి ప్రయాణికుల కోసం కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మిస్తామని తెలిపారు. కొత్త విమానాశ్రయాలు నిర్మాణం వేగవంతంఅటు బేగంపేట ఎయిర్‌పోర్ట్ రన్‌వే కింద ట్రాఫిక్ టన్నెల్ నిర్మాణానికి అనుమతి వచ్చిందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం దానికి అయ్యే ఖర్చు భరిస్తే తాము పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేసారు. ఉడాన్ 2.0 పథకం కింద మొత్తం రూ.28 వేల కోట్ల నిధులు కేటాయించగా.. అందులో రూ.12 వేల కోట్ల నిధులు కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణం కోసం కేటాయించామని చెప్పారు. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ ఫైల్ వివిధ శాఖల దగ్గర ఉందన్నారు. ఈ ఏడాది జూన్‌లో శంకుస్థాపన చేసేందుకు వెల్లడించారు.

# ఆళ్లగడ్డ టీడీపీలో కేబుల్ వార్.. భూమా అఖిల ఎం సుబ్బారెడ్డి



**నంద్యాల జిల్లా:** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో, టిడిపి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, సీనియర్ నేత ఏవీ సుబ్బారెడ్డి మధ్య కేబుల్ నెట్వర్క్ వివాదం స్థానికంగా సంచలనంగా మారింది. ఆళ్లగడ్డలో సుబ్బారెడ్డికి పోటీగా భూమా అఖిలప్రియ కొత్త కేబుల్ నెట్వర్క్ ను ప్రారంభించడంతో ఈ వివాదం కాస్త చిలికి చిలికి గాలివానగా మారింది. భూమా అఖిలప్రియ వర్సెస్ ఏవీ సుబ్బారె డ్డిభూమా అఖిలప్రియ వర్గీయులు, అఖిలప్రియకు సంబం ధించిన కొత్త కేబుల్ నెట్వర్క్ అందించే క్రమ ంలో ఏవీ సుబ్బారెడ్డికి సంబంధించిన కేబుల్ వైర్లను కట్ చేశారని ఆరోపణలతో ఇరువురి మధ్య వివాదం భగ్గుమంది. దీంతో ఏవీ సుబ్బారెడ్డి భూమా అఖిలప్రియ తీరు పైన తీవ్రస్థాయిలో స్పందించారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తమ కేబుల్ కనెక్షన్లను దుర్మార్గమైన రీతిలో తొలగించాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. భూమా అఖిల ప్రియకు సుబ్బారెడ్డి సవాల్‌దోపిడీ దొంగల కంటే హీనంగా భూమా అఖిలప్రియ వ్యవహరిస్తున్నారని ఆయన భగ్గుమన్నారు. దమ్ముంటే ప్రజలకు ఉచితంగా కేబుల్ కనెక్షన్లు ఇవ్వాలని ఏవీ సుబ్బారెడ్డి భూమా అఖిలప్రియ కు సవాల్ విసిరారు. తన కేబుల్ కనెక్షన్లు 270 లకే ఇస్తున్నానని, వారికి దమ్ముంటే 200 రూపాయలకే ఇవ్వాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే అంటే రాజు కాదని, అన్నీ తానే రూల్ చేస్తానంటే నడవదని హెచ్చరించారు. భూమాకు సంచలన బంపర్ ఆఫర్ ఇచ్చిన ఏవీ సుబ్బారెడ్డితన మౌనాన్ని అవకాశంగా తీసుకొని రెచ్చగొడుతున్నారని, వివాదం ఇక్కడితో ఆగదని ఆయన హెచ్చరించారు. అఖిలప్రియపై ఆగ్రహంతో ఊగిపోయిన ఏవీ సుబ్బారెడ్డి అఖిలప్రియ కేబుల్ బిజినెస్ దెబ్బ కొట్టడానికి నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఒక సంచలన బంపర్ ఆఫర్ కూడా ఇచ్చారు. ఒకటవ తేదీ నుండి కొత్త వాటితో సహా అన్ని కేబుల్ కనెక్షన్లు ఉచితంగా ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆళ్లగడ్డలో కరపత్రాలను కూడా పంపిణీ చేస్తున్నారు. ఆళ్లగడ్డలో చోటు చేసుకుంటున్న పరిణామాల దృష్ట్యా ఆళ్లగడ్డ స్త్రీజూశ్రీ వినియోగదారులకు తెలియజేసేది ఏమనగా ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి డిష్ బిల్లు ఉచితంగా ఇవ్వబడును కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నాము అంటూ పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా ఆదరిస్తున్న కస్టమర్లకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అందరూ ఇదే విధంగా సహాయ సహకారాలు అందిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. వాళ్ళను తిరస్కరించా లని స్థానికులకు పిలుపునంద్యాల సిటీకేబుల్ పేరుతో ఇతరులు కొత్తవారు ఎవరైనా ఇంటి వద్దకు వచ్చి, పాత సెట్ టాప్ బాక్స్ ల స్థానంలో కొత్త బాక్సులు ఇస్తామంటే తక్షణమే తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉంటే భూమా నాగిరెడ్డి బ్రతికున్న రోజుల్లో ఏవీ సుబ్బారెడ్డి అత్యంత సన్నిహితుడుగా స్నేహి తుడిగా ఉండేవారు. నాగిరెడ్డి మరణం తర్వాత భూమా ఫ్యామిలీకి ఏవీ సుబ్బారెడ్డి ఫ్యామిలీకి మధ్య విభేదాలు మొదలయ్యాయి. అప్పటినుంచి ఇప్పటివరకు వీరు అనేక సందర్భాలలో గొడవలు పడుతూనే ఉన్నారు. గతంలో భూమా అఖిలప్రియ నన్ను చంపడానికి చూస్తుందని ఏవీ సుబ్బారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అయితే ఇద్దరు ఒకటే పార్టీలో ఉండి పడుతున్న గొడవల పట్ల టిడిపి అధిష్టానం గతంలోనూ, వీరి మధ్య సర్దుబాటు చేసే ప్రయత్నం చేసింది.

# ఏపీలో విషాదం.. ఏసీ పేలి విశ్రాంత ఉద్యోగి మృతి



**అనకాపల్లి :** ఏపీలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. అనకాపల్లి పట్టణంలో ఏసీ పేలడంతో విశ్రాంత ఉద్యోగి ప్రాణాలు కోల్పోయాడు. అనకాపల్లి పట్టణానికి చెందిన రేబాక రామారావు తన ఇంట్లో రాత్రి మంచంపై నిద్రిస్తున్న సమయంలో అకస్మాత్తుగా ఏసీ పేలినట్లు సమాచారం. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగడంతో రామారావు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఏసీ పేలడానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. సమ్మర్‌లో ఏసీ వినియోగం ఎక్కువగా ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఏసీలను క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయించాలని.. లేదంటే.. డస్ట్ బ్లాక్ అవ్వడం వల్ల ఫిల్టర్లలో ప్రెషర్ పెరిగి పేలుతుంటాయని తెలిపారు. అందుకే క్రమం తప్పకుండా ఏసీలకు సర్వీసింగ్ చేయడం అవసరమని సూచించారు.

# సిఎస్‌కే బ్యాటర్ల విఫలం

**127 పరుగులకే కుప్పకూలిన చెన్నై**
**టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సూపర్ కింగ్స్**
**ఓవర్టన్ ఇన్నింగ్స్ నిలబెట్టడంతో గౌరవప్రదమైన స్కోరు**

**గౌహతి,మార్చి30:** చెన్నై జట్టు 19.4 ఓవర్లలో 127 పరుగులకు చేరుకుని ఆలౌట్ అయ్యింది. రాజస్థాన్ ముందు 128 పరుగుల లక్ష్యాన్ని విధించింది. ఐపీఎల్ 2026 సీజన్ లో భాగంగా సోమవారం గుహవటిలో చెన్నై సూపర్ కింగ్స్ రాజస్థాన్ రాయల్స్ తో తలపడింది. ముందుగా టాస్ గెలిచిన రాజస్థాన్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాంటింగ్ కు దిగిన చెన్నై ఆటగాళ్లు రాజస్థాన్ బౌలర్ల ధాటికి పెవిలియన్‌కు క్యూ కట్టారు. టాప్ ఆర్డర్ నుంచి మిడిల్ ఆర్డర్ వరకు ఏ ఒక్కరూ క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నైకి ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. పవర్‌ప్లే ముగిసేసరికే ముగ్గురు కీలక బ్యాటర్లు పెవిలియన్‌కు చేరారు. రాజస్థాన్ పేసర్ జోఫ్రా ఆర్చర్ తన వేగంతో చెన్నై ఓపెనర్లను బెంబేలెత్తించాడు. ఆ తర్వాత వచ్చిన మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు కూడా స్పిన్నర్ల ఉచ్చులో చిక్కుకున్నారు. ముఖ్యంగా రాజస్థాన్ తరపున ఆడుతున్న మాజీ సీఎస్‌కే ఆటగాడు రవీంద్ర జడేజా, తన పాత జట్టుపై కనికరం లేకుండా బౌలింగ్ చేసి కీలక వికెట్లు పడగొట్టాడు. ఒకానొక దశలో చెన్నై స్కోరు 80 పరుగుల వద్దే 7 వికెట్లు కోల్పోయి అత్యల్ప స్కోరుకే పరిమితమవుతుందని అభిమానులు ఆందోళన చెందారు. జట్టు పీకల్లోతు కష్టాల్లో ఉన్న సమయంలో జేమీ ఓవర్టన్ (43 పరుగులు) ఆపద్బాంధవుడిలా ఆదుకున్నాడు. టెయిలెండర్లతో కలిసి విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పిన ఓవర్టన్, రాజస్థాన్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కొన్ని భారీ సిక్సర్లు, ఫోర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతని పోరాట పటిమ వల్లే చెన్నై జట్టు 19.4 ఓవర్లలో 127 పరుగులకు చేరుకుని ఆలౌట్ అయ్యింది. గౌరవప్రదమైన స్కోరు సాధించడంలో ఓవర్టన్ ఇన్నింగ్స్ కీలకంగా మారింది. ÷ూజస్థాన్ బౌలింగ్ విభాగం అత్యంత క్రమశిక్షణతో బౌలింగ్ చేసింది. నాంద్రే బర్గర్, జోఫ్రా ఆర్చర్ తలా 2 వికెట్లు తీసి పేస్ అటాక్‌ను ముందుండి నడిపించారు. రవీంద్ర జడేజా తన స్పిన్ మ్యాజిక్‌తో మధ్య ఓవర్లలో చెన్నైని కోలుకోకుండా చేశాడు. రాజస్థాన్ రాయల్స్ ముందు ఇప్పుడు 128 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంది. పిచ్ బౌలింగ్‌కు సహకరిస్తుండటంతో, చెన్నై బౌలర్లు కూడా గట్టిగా పోరాడితే మ్యాచ్ ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది.



# బౌలింగ్‌లో వేరియేషన్స్ చూపాలి

• వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌పై శ్రీకాంత్ పెదవి విరుపు



**చెన్నై,మార్చి30:** టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గత కొంత కాలంగా ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. టీ20 ప్రపంచ కప్ 2026 ఆదిలో అద్భుతంగా బౌలింగ్ వేసిన వరుణ్.. క్రమంగా గతి తప్పి భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఐపీఎల్‌లోనూ అదే రీతి కొనసాగుతోంది. కేకేఆర్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తోన్న అతడు.. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 ఓవర్లు వేసి 48 పరుగులు ఇచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. దీంతో అతడి బౌలింగ్ శైలిపై టీమిండియా మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ కీలక వ్యాఖ్యలు చేశాడు.'బంతిని విభిన్నంగా వేయడం, లెగ్ స్పిన్ సంధించడాన్ని నేర్చుకోనంత వరకు వరుణ్ చక్రవర్తి ఇబ్బందిపడుతూనే ఉంటాడు. ఎప్పుడూ గూగ్లీలు వేయడం వర్కౌట్ అవ్వదు. బౌలింగ్‌లో వేరియేషన్స్ చూపించాలి. కొన్నిసార్లు లెగ్ స్పిన్ వేయాలి. ఇప్పుడైతే అతడి బౌలింగ్‌లో ఎలాంటి మిస్టరీ లేదు. అదంతా హిస్టరీగా మారిపోయింది. బ్యాటర్లకు కాస్త దూరంగా బంతిని విసరాలి. అప్పుడు షాట్లు కొట్టేందుకు ప్రయత్నించి వికెట్లు ఇస్తారు. దీంతో తర్వాత వచ్చే బ్యాటర్లు కాస్త జంకుతారు. ఇక్కడ ఆయా జట్ల సారథులకూ ఓ మాట చెబుతున్నా. ఇప్పుడు వరుణ్‌కు పవర్ ప్లేలో బౌలింగ్ ఇవ్వొద్దు. ముంబైతో మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఇలానే వరుణ్ వేసిన తొలి ఓవర్లో దూకుడుగా పరుగులు రాబట్టాడు. దాంతో వరుణ్ ఆత్మవిశ్వాసం సన్నగిల్లింది' అని క్రిష్ శ్రీకాంత్ వెల్లడించాడు.

# వర్షంతో ఆలస్యంగా మ్యాచ్ ప్రారంభం







**గౌహతి,మార్చి30:** ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌ను వరుణుడు పలకరించాడు. ఎడిషన్‌లో మూడో మ్యాచ్ టాస్ వర్షం కారణంగా ఆలస్యం కానుంది. ఔట్‌ఫీల్డ్ తడిగా ఉండడంతో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ టాస్ ఐదు నిమిషాలు ఆలస్యమైంది. టాస్ గెలిచిన రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ బౌలింగ్ తీసుకున్నాడు. తొలి సీజన్ ఛాంపియన్ రాజస్థాన్ రాయల్స్, ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ గువాహటిలో అమీతుమీకి సిద్ధమయ్యాయి. వేలానికి ముందు రవీంద్ర జడేజా, సంజూ శాంసన్‌లను మార్చుకున్నందున ఈ మ్యాచ్‌పై అభిమానులు ఆసక్తి చూపిస్తున్నారు. టాస్ గెలిచిన రియాన్ పరాగ్ ఛేదనకే మొగ్గు చూపడంతో సీఎస్కే మొదట ఆడనుంది. ఈసారి ట్రోఫీ గెలవడమే తమ లక్ష్యమని చెప్పిన పరాగ్.. విజయంపై ధీమా వ్యక్తం చేశాడు. షార్ట్, ఓవర్టన్, నూర్, మ్యాట్ హెన్రీలను ఆడిస్తున్నామని సీఎస్కే సారథి రుతురాజ్ గైక్వాడ్ తెలిపాడు.

# వివాదంలో ఫుట్‌బాల్ ఫెడరేషన్ చీఫ్ కల్యాణ్ చౌబే

**వేధింపు ఆరోపణలు చేసిన మహిళల ఫుట్‌బాల్ కమిటీ ఛైర్మన్ వాలంకా**

**న్యూఢిల్లీ,మార్చి30:** ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ చీఫ్ కల్యాణ్ చౌబేపై వివాదంలో చిక్కుకున్నారు. ఆయనపై ఏఐఎఫ్‌ఎఫ్ మహిళల ఫుట్‌బాల్ కమిటీ ఛైర్మన్ వాలంకా అలెమావో వేధింపుల ఆరోపణలు చేశారు. మార్చి 29న దిల్లీలోని ఫుట్‌బాల్ హౌస్‌లో జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. తనను సీనియర్ అధికారులు హేళన చేశారని, వేధించారని ఆరోపించారు. భారత మహిళల ఆసియా కప్ క్యాంపెయిన్‌లో భాగంగా పాలనాపరమైన లోపాలను ఇటీవల ఆమె ఎత్తిచూపిన నేపథ్యంలో ఈ వ్యవహారం వెలుగులోకి రావడం గమనార్హం.చౌబే, ఇతర సీనియర్ అధికారుల చర్యలను ప్రస్తావిస్తూ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌కు అలెమావో లేఖ రాశారు. 'చౌబే, ఏఐఎఫ్‌ఎఫ్ ఉపాధ్యక్షుడు ఎన్.ఎ.హారిస్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎం.సత్యనారాయన్ ప్రవర్తనను మీ ముందు ఉంచాలనుకుంటున్నాను. నా గొంతు అణచివేయడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. అధ్యక్షుడు నాతో అగౌరవంగా ప్రవర్తించారు. ఆయనతో కలిసి మిగిలినవారు స్వరం పెంచి, బెదిరింపు ధోరణిలో మాట్లాడారు. సమావేశం జరుగుతున్నంతసేపు నన్ను టార్గెట్ చేశారని ఆమె ఆరోపించారు. ఇండియా ఫుట్‌బాల్ పాలకవర్గంలో వాలంకా కీలక వ్యక్తి. చర్చిల్ బ్రదర్స్ ఫుట్‌బాల్ క్లబ్ గోవాకు ఆమె సీఈఓగా ఉన్నారు. ఆమె తండ్రి చర్చిల్ అలెమావో గోవా ముఖ్యమంత్రిగా పని చేశారు. కొన్నేళ్ల పాటు ఆ క్లబ్‌ను నడిపించారు. ఫిఫా మహిళల ఫుట్‌బాల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యురాలిగా నియమితులైన తొలి భారతీయురాలీమె.2025నుంచి2029 వరకు ఆ హోదాలో కొనసాగుతారు.



# తేలిపోయిన సంజూ శాంసన్



**చెన్నై జట్టులో నిరాశ పర్చిన సంజూ**


**గౌహతి,మార్చి30:** ఐపీఎల్‌లో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ కు ఆడుతున్న సంజూ శాంసన్ మొదటి మ్యాచ్‌లో తేలిపోయాడు. ఎన్నో అంచనాల మధ్య పసుపు జెర్సీతో క్రీజులోకి వచ్చిన సంజూ.. రెండో ఓవర్లోనే క్లీన్‌బౌల్డయ్యాడు. నంద్రె బర్గర్ వేసిన ఆ ఓవర్లో చివరి బంతికి డిఫెన్స్ ఆడాలనుకున్న శాంసన్ అంచనా తప్పగా.. బంతి మెరుపు వేగంతో ఆఫ్ స్టంప్‌ను ఎగరగొట్టింది. కోట్లాదిమంది అభిమానగణమున్న సీఎస్కే తరపున సంజూ శాంసన్ అరంగేట్రం అదరలేదు. సిక్సర్లతో హోరెత్తిస్తాడని ఆశించిన అభిమానులను నిరాశపరుస్తూ ఆరు పరుగులకే ఔటయ్యాడీ హిట్టర్. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించిన సంజూను నంద్రె బర్గర్ బౌల్డ్ చేశాడు. డిఫెన్స్ ఆడాలనుకున్న అతడి అంచనా తప్పగా బంతి ఆఫ్ స్టంప్‌ను గిరాటేసింది. తమ మాజీ కెప్టెన్ వికెట్ తీసిన సంతోషంలో బర్గర్ గాల్లోకి ఎగరగా.. సీఎస్కే అభిమానులు 'అయ్యో' అని తలపట్టుకున్నారు.



మంగళవారం, మార్చి 31, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# రామ్ చరణ్ బీస్ట్ లుక్..

## ఆ కండల వెనుక రహస్యం ఇదే!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన కొత్త చిత్రం 'పెద్ది' కోసం అద్భుతమైన శారీరక మార్పుతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇటీవల ఆయన పుట్టినరోజు సందర్భంగా విడుదలైన టీజర్‌లో, మట్టి అఖారాలో కుస్తీ పడుతున్న పహిల్వాన్‌గా కనిపించి అభిమానులకు భారీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. గ్రామీణ క్రికెటర్‌గా కనిపించిన చరణ్, ఒక్కసారిగా ఈ రఫ్ అండ్ టఫ్ లుక్‌లో దర్శనమివ్వడంతో సోషల్ మీడియాలో ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ హాట్ టాపిక్‌గా మారింది.

అయితే, ఈ బీస్ట్ లుక్ వెనుక ఉన్న అసలు రహస్యం అందరినీ మరింతగా ఆకట్టుకుంటోంది. పూర్తిగా శాకాహారం తీసుకుంటూనే చరణ్ ఈ ఫిజిక్‌ను సాధించడం విశేషం. గడిచిన ఎనిమిది నెలలుగా ప్రతిరోజూ ఉదయం 5:30 గంటలకే నిద్రలేచి కఠినమైన శిక్షణ తీసుకున్నట్లు సమాచారం. ఇటీవల అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్నప్పటికీ, తన శిక్షణకు ఏమాత్రం ఆటంకం కలగకుండా నియమాలను పాటిస్తూనే ఈ బాడీని బిల్డ్ చేశారు. ఈ శిక్షణలో భాగంగా 'గద' (ముగ్దార్) అనే సాంప్రదాయ వ్యాయామ పరికరాన్ని ఆయన విరివిగా ఉపయోగించినట్లు తెలుస్తోంది. టీజర్‌లో గదను తిప్పుతూ కనిపించిన దృశ్యాలు ఆయన శ్రమకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.సాధారణంగా కండలు పెంచాలంటే మాంసాహారం తప్పనిసరి అనే అభిప్రాయాన్ని చరణ్ పటాపంచలు చేశారు. కేవలం కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు వంటి ప్రకృతి సిద్ధమైన ఆహారంతోనే అంతర్జాతీయ స్థాయి ఫిజిక్ సాధ్యమని నిరూపించారు. గతంలో సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్ వంటి స్టార్లు కూడా శాకాహారంతోనే ఫిట్‌నెస్ సాధించి ఆదర్శంగా నిలవగా, ఇప్పుడు చరణ్ కూడా అదే బాటలో నడుస్తూ యువతకు స్ఫూర్తినిస్తున్నారు.ఇక సినిమా విషయానికొస్తే, క్రికెటర్‌గా మొదలై పహిల్వాన్‌గా మారే పాత్ర ప్రయాణాన్ని ఇందులో చూపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. గత చిత్ర పరాజయం తర్వాత ఈ సినిమాతో చరణ్ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేస్తారని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# హనీ రోజ్‌కు చేదు అనుభవం

తెలుగు, మలయాళ చిత్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ హనీ రోజ్‌కు కేరళలో అనూహ్యమైన రీతిలో ఒక చేదు అనుభవం ఎదురైంది. అభిమానుల అత్యుత్సాహం శృతిమించడంతో ఆమె తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు. కేరళలోని ఒక నూతన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వెళ్లిన సందర్భంలో ఈ ఘటన చోటుచేసుకుంది.హనీ రోజ్‌ను చూడటానికి వేల సంఖ్యలో అభిమానులు మాల్ వద్దకు చేరుకున్నారు. ప్రారంభంలో పరిస్థితి సజావుగానే ఉన్నప్పటికీ, ఆమె లోపలికి వెళుతున్న సమయంలో ఒక్కసారిగా జనం సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు అభిమానం ముసుగులో హద్దులు దాటారు. సెల్ఫీ తీసుకునే నెపంతో ఆమెకు అత్యంత దగ్గరగా రావడమే కాకుండా, ఏకంగా ఆమె నడుమును తాకుతూ అసభ్యంగా ప్రవర్తించారు.అనూహ్యంగా ఎదురైన ఈ పరిణామంతో హనీ రోజ్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. తనను ఇబ్బంది పెడుతున్నారని గ్రహించిన ఆమె, వెంటనే ఆ వ్యక్తుల నుంచి దూరంగా జరిగి అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. తారల పట్ల గౌరవం ఉండాలి కానీ, ఇలాంటి వికృత చేష్టలు సరికాదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు



# సరికొత్త కథ, కథనాలతో..

ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి శ్రీకాంత్ మొగదాసు - చందర్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న వినూత్న కథాచిత్రం 'మిరాకిల్'లో హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సీనియర్ హీరోలు సురేష్, శ్రీరామ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో రణధీర్ బీసు హీరో. 'సత్య గ్యాంగ్, 'ఫైటర్ శివ' చిత్రాల దర్శకుడు ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం మూడో షెడ్యూల్ హైదరాబాద్ పరిసర గ్రామమైన 'కొండమడుగు'లో పూర్తిచేసుకున్న సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు, యూనిట్ సభ్యులందరి సమక్షంలో ప్రెస్ మీట్ నిర్వహించింది 'మిరాకిల్' చిత్రబృందం. తన కెరీర్ బెస్ట్ ఫిల్మ్‌గా 'మిరాకిల్' నిలిచిపోతుందని ప్రకటించడం ద్వారా ఈ చిత్రంపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది హీరోయిన్ హెబ్బా పటేల్. ప్రభాస్ నిమ్మల మాట్లాడుతూ.. 'ఇప్పటి వరకు మన ఇండియన్ స్క్రీన్‌పై రాని సరికొత్త కథ, కథనాలతో తెరకెక్కుతోంది ఈ చిత్రం' అని తెలిపారు.



# దిల్ రాజు, వంశీ పైడిపల్లితో సల్మాన్ ఖాన్ కొత్త సినిమా.. అధికారిక ప్రకటన

బాలీవుడ్ సీనియర్ హీరో సల్మాన్ ఖాన్ తన అభిమానులకు ఒకేసారి రెండు శుభవార్తలు అందించారు. ఒకవైపు తన కొత్త సినిమాను ప్రకటిస్తూనే, మరోవైపు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన తన తండ్రి సలీం ఖాన్ క్షేమంగా ఇంటికి చేరిన విషయాన్ని పంచుకున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు వంశీ పైడిపల్లితో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నట్టు సల్మాన్ అధికారికంగా ప్రకటించారు.

ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. "ఈ ఏప్రిల్ నుంచి దిల్ రాజు, వంశీ పైడిపల్లిలతో కలిసి దిల్, దిమాగ్, జిగర్‌తో వస్తున్నా" అంటూ తన కొత్త సినిమాపై అప్‌డేట్ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనప్పటికీ, ఇది ఒక భారీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా పలు లొకేషన్లలో విస్తృతంగా షూటింగ్ జరపాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ సినిమాను 2027 ఈద్ నాటికి విడుదల చేసే అవకాశాలున్నాయని మీడియా వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

ప్రస్తుతం సల్మాన్ ఖాన్ 'మాతృభూమి' అనే యుద్ధ నేపథ్య చిత్రంలో నటిస్తున్నారు. అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో చిత్రాంగద సింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఆయన ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన 'సికిందర్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించారు.



ఇక వ్యక్తిగత విషయానికొస్తే, ఈ నెల 21న జరుపుకున్న ఈద్ పండుగ సందర్భంగా సల్మాన్ తన తండ్రి సలీం ఖాన్‌ను అభిమానుల ముందుకు తీసుకొచ్చారు. కొద్ది రోజుల క్రితం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన సలీం ఖాన్‌ను వీల్ చైర్‌లో తన గెలాక్సీ అపార్ట్‌మెంట్ బాల్కనీలోకి తీసుకువచ్చి, అభిమానులకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వీడియోను షేర్ చేస్తూ.. "ఈద్ ముబారక్. మీ ఆశీస్సులకు ధన్యవాదాలు. నాన్న ఇంటికి వచ్చేశారు" అని సల్మాన్ రాసుకొచ్చారు. ఈ సందర్భంగా సల్మాన్ కుటుంబ సభ్యులందరూ ఆయన వెంట ఉన్నారు. రచయిత జావేద్ అక్తర్‌తో కలిసి సలీం-జావేద్ ద్వయంగా 'షోలే', 'దీవార్', 'జంజీర్', 'డాన్' వంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలకు సలీం ఖాన్ కథ అందించిన విషయం తెలిసిందే.



# కిరణ్ అబ్బవరం.. ఇకపై మరో లెక్క..

యంగ్ హీరోల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కిరణ్ అబ్బవరం ప్రస్తుతం మంచి ఫామ్ లో కొనసాగుతున్నారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఇటీవల విడుదలైన సినిమాలతో వరుస విజయాలు అందుకోవడంతో ఆయనను మినిమమ్ గ్యారంటీ హీరోగా అంతా భావిస్తున్నారు. ఆ హిట్స్ ప్రభావంతో కిరణ్ మార్కెట్ బాగా పెరిగింది. అదే సమయంలో కొత్త ఆఫర్లు కూడా వరుసగా వస్తున్నాయి. ఇప్పటివరకు ఒక లెక్కలో ఉన్న కిరణ్ అబ్బవరం కెరీర్, ఇకపై మరో లెక్కలో ఉండబోతుందనే చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో జోరుగా జరుగుతోంది. కారణం ఆయన చేతిలో ఉన్న భారీ లైనప్. ప్రస్తుతం కిరణ్ అబ్బవరం దగ్గర దాదాపు అరడజను ప్రాజెక్టులు ఉన్నట్లు సమాచారం. ఇందులో సినిమాలతో పాటు ఓ వెబ్ సిరీస్ కూడా ఉండటం విశేషమని చెప్పాలి.అయితే కిరణ్ థియేటర్లలో సందడి చేయబోయే ప్రాజెక్టుల్లో చెన్నై లవ్ స్టోరీ చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. లవ్, ఎమోషన్ తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ తో కూడిన కథతో ఆ చిత్రం తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక డిజిటల్ ప్లాట్ ఫామ్ వైపు కూడా కిరణ్ అడుగులు వేస్తున్నారు. ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ కోసం ఆయన గువ్వలచెరువు ఘాట్ వెబ్ సిరీస్ లో నటిస్తున్నారు. డియర్ కామ్రేడ్ దర్శకుడు భరత్ కమ్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సిరీస్ నుంచి ఇటీవల విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఆ ప్రాజెక్టు ద్వారా కిరణ్ కొత్త కోణంలో కనిపించబోతున్నారని టాక్. అలాగే ప్రముఖ దర్శకుడు సుకుమార్ శిష్యుడైన వీర కోగటం దర్శకత్వంలో కిరణ్ మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాయలసీమ నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్ గా ఆ మూవీ తెరకెక్కనుంది. కిరణ్ ఇప్పటి వరకు చేసిన పాత్రలతో పోలిస్తే ఇది భిన్నంగా ఉండబోతుందని టాక్ వినిపిస్తోంది. ఇవి కాకుండా కిరణ్ అబ్బ వరం స్వయంగా దర్శకత్వం వహించే ప్రాజెక్టుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే పనులు దాదాపు పూర్తయ్యాయని సమాచారం.

# నటుడు ప్రకాశ్ రాజ్ ఇంట విషాదం.. తల్లి కన్నుమూత





విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి సువర్ణలత (86) ఇవాళ ఉదయం బెంగళూరులోని తన స్వగృహంలో కన్నుమూశారు. గత కొంతకాలంగా వయసు రీత్యా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. తల్లి మరణవార్త తెలియగానే ప్రకాశ్ రాజ్ హుటాహుటిన బెంగళూరుకు బయలుదేరారు.తల్లితో ప్రకాశ్ రాజ్‌కు ఉన్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైంది. షూటింగ్ లతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, ఆయన తరచూ తల్లిని కలుస్తూ ఆమె బాగోగులు చూసుకునేవారు. ఇప్పుడు ఆమె దూరం కావడంతో ఆయన శోకసంద్రంలో మునిగిపోయారు. సువర్ణలత మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశ్ రాజ్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం ఆమె అంత్యక్రియలు ఇవాళ సాయంత్రం బెంగళూరులో జరగనున్నాయి.

ప్రకాశ్ రాజ్ తల్లిదండ్రుల ప్రేమకథ ఒక సినిమాను తలపిస్తుంది. కర్ణాటకలోని హుబ్లీలో ఒక అనాథ శరణాలయంలో పెరిగిన సువర్ణలత, నర్సింగ్ విద్యను అభ్యసించారు. ఆ తర్వాత బెంగళూరులోని ఒక ఆసుపత్రిలో నర్సుగా చేరారు. అదే సమయంలో వ్యవసాయం ఇష్టం లేక మంగళూరు నుంచి వచ్చిన ప్రకాశ్ రాజ్ తండ్రి అనారోగ్యంతో అదే ఆసుపత్రిలో చేరారు. అక్కడ సువర్ణలతను చూసి ప్రేమలో పడి, ఆమెను వివాహం చేసుకున్నారు. ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ప్రకాశ్ రాజ్, ఈరోజు పాన్ ఇండియా నటుడిగా ఎదగడం వెనుక ఆయన తల్లి ప్రోత్సాహం, త్యాగం ఎంతగానో ఉన్నాయి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com